Regd. No .M. 1118

విడివత్రిక వెల ఒకఅణా

శ్రీ మద్భగవద్గీత
(పంచమ ముద్రణము)
వ్యాఖ్యాన:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంతులు
కల రు. 4-0-0 పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

ఆంధ్రపత్రిక

320553

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు. 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల,
6,7, తంబుశెట్టివీధి, మద్రాస్

The Andhra Patrika, Madras. } సంపుటం 37, సంచిక నెం. 4 వికృతి సం॥ చైత్ర బు॥ ద్వితీయ మంగళవారం 4-4-1950 { Founder: K. NageswaraRao

"పాకిస్థాన్‌నుప్రజాస్వామిక రాజ్యంగా ప్రకటించాలి"

అల్పసంఖ్యాకులకు ధైర్యమేర్పడాలంటే ఇదొకమార్గమని ఇండియా సూచన

"ఐదు అగ్రరాజ్యాలుసమాధానపడి అట్లాంటిక్ ఒప్పందానికి స్వస్తిచెప్పాలి"

ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుడు థొరె సూచన

పారిస్, ఏప్రిల్ 2: "ఫ్రాన్స్, రష్యా, అమెరికా, బ్రిటన్, కమ్యూనిస్టుచైనాలు ఒక ఒప్పందం చేసుకుని అట్లాంటిక్ ఒడంబడికకూ, వార్సాల్ పథకానికీ స్వస్తి చెప్పాలి." అని ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి మోరిస్ థొరే నేడు తమపార్టీ 12 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ సూచించాడు.

ఇండో చైనానుంచి ఫ్రెంచిప్రభుత్వం వెంటనే తన సేనలను ఉపసంహరించుకొని, హోషిమిన్ ప్రభుత్వాన్ని గుర్తించాలనికూడా అతడు హెచ్చరించాడు.

"ఫ్రెంచి ప్రజలు సోవియట్ యూనియన్ మీదఎన్నడూ యుద్ధం చెయ్యరు" అని తోరే కిందటి సం॥ చేసిన ఉద్ఘాటనను ఎర్రటి గుడ్డమీద బంగారపు అక్షరాలతో రాసి సమావేశ భవనంలో వేలాడగట్టారు.

కమ్యూనిస్టుపార్టీ అనుసరించటానికై తోరే ఒక కార్య క్రమాన్ని సూచించాడు. అందులో ఈకింది అంశాలు ఉన్నవి.

(1) అట్లాంటిక్ ఒడంబడికనూ, వార్సాల్ పథకాన్నీ నిరసించాలి. ప్రజాస్వామిక శాంతిని సాధించటంలోనూ, సోవియట్ ఫ్రెంచి మైత్రిని పునరుద్ఘాటించటంలోనూ ఫ్రాన్సు తగిన చర్యలు తీసుకోవాలి.

(2) అయిదు అగ్రరాజ్యాలు శాంతి ఒడంబడిక నొకదానిని చేసుకోవాలి. ఆటంబాంబులను నిషేధించి, దానిని మొదట ఉపయోగించినవారిని యుద్ధనేరస్తులుగా పరిగణించాలి.

(3) పశ్చిమ జర్మనీ ప్రభుత్వంతో సంబంధాలను తెంచివేసుకోవాలి.

(4) ఇండోచైనాలో తక్షణం యుద్ధాన్ని విరమించి సేనలను ఉపసంహరించుకోవాలి. హోషిమిన్ ప్రభుత్వాన్ని గుర్తించిరి.

"శాంతి అతిసున్నితమైన ఆధారంమీద నిలబడి ఉన్నది. యుద్ధప్రమాదం చాల తీవ్రంగా ఉన్నది. యుద్ధప్రమాదాన్ని

(4 వ పేజీ చూడుడు)

పాకిస్థాన్ జనపనార

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: డా॥ సుమోహన్‌దాస్ వేసిన ప్రశ్నకు జవాబుగా కె. సి. నియోగీగారు ఇట్లా చెప్పారు:—

"8 లక్షల బేళ్ల జనపనార కొనటానికి భారతీయ వ్యాపారస్థులు పాకిస్థాన్ వ్యాపారస్థులతో రాయబారాలు సాగించారు. ఈ రాయబారాల గురించి ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. పాకిస్థాన్ భారతదేశాల వాణిజ్య సమస్యలన్నిటినీ చర్చించటానికి ఉభయదేశ ప్రతినిధులు సమావేశం కావాలని మేము ఫిబ్రవరి 1 వ తేదీన పంపిన సందేశానికి ఇంతవరకు సమాధానం రాలేదు.

ఢిల్లీలో నెహ్రూ లియాకతాలీ ఖాన్ల సమావేశం ప్రారంభం

లియాకతాలీ నెహ్రూ ఈ ఉదయం తిరిగి సమావేశంకాలేదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: భారత ప్రధాన మంత్రి పండిటు నెహ్రూ పాకిస్థాన్ ప్రధానమంత్రి లియాకత్ ఆలీ ఖాన్ గారలు తిరిగి యీ ఉదయం సమావేశమై నిన్నటిచర్చలు కొనసాగించెదరని అనుకోవడం జరిగింది. కాని, అనుకొన్నట్లు, వీరి ఉభయుల సమావేశం యీ ఉదయం జరుగలేదు. ఈవిషయమై విచారింపగా తెలిసిన సమాచారము: నిన్న సాయంకాలము భారత పాకిస్థాన్ ప్రభుత్వాల కార్యదర్శులు సమావేశమై, ఉభయ బెంగాలు రాష్ట్రాలలో యిటీవల సంభవించిన మతకలహాలకు సంబంధించిన కాగితాలను, ఒకరికొకరు యిచ్చిపుచ్చుకున్నారు. ఈ కాగితాలను, ఉభయపక్షాలు విడివిడిగా, ఈ ఉదయం సమగ్రంగా పరిశీలించాలని అంగీకరించారు. ఈ కారణంవల్లనే, ఉభయప్రధాన మంత్రులుగాని, ఉభయ ప్రభుత్వాల కార్యదర్శులు, ఉద్యోగులు తిరిగి సమావేశం కాలేదు. పండిటు నెహ్రూ, లియాఖత్ ఆలీఖాన్‌గారలు యీ మధ్యాహ్నం తమ సంప్రదింపులు కొనసాగించవచ్చునని తెలుస్తున్నది. యు. పి. ఐ.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: నేడు ప్రభుత్వభవనంలో భారతప్రధానికీ, పాకిస్థాన్ ప్రధానికీ జరిగిన తొలి సమావేశంలో, భారతదేశం మాదిరిగానే పాకిస్థాన్‌ను కూడా ప్రజాస్వామిక రాజ్యంగా ప్రకటిస్తే అక్కడి అల్పసంఖ్యాకులకు ఒక విధంగా ధైర్యం చేకూరడానికి వీలవుతుందని ఇండియా తరఫున సూచనచేసినట్లు తెలియవచ్చింది. అల్పసంఖ్యాకులు నిర్భయంగా జీవయాత్ర సాగించడానికి ఇదొక ఆచరణ సాధ్యమైన విధానమని పాకిస్థాన్ ప్రతినిధి వర్గానికి భారత ప్రతినిధులు సూచించారట పాకిస్థాన్ ప్రభుత్వము, పాకిస్థాన్ నాయకులు తమదేశం ఇస్లాంరాజ్యమనీ, దాని భవిష్యద్రాజ్యాంగం ఇస్లాం మత సూత్రాలను అనుసరించే వుంటుందనీ పదేపదే ప్రకటించడం వల్లనే అల్పసంఖ్యాకులు భయభ్రాంతితో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వుండడం జరుగుతున్నదని కూడా భారతప్రతినిధులు నేటిసమావేశంలో వివరించారు.

అల్పసంఖ్యాకుల రక్షణ సమస్యను పరిష్కారంచేసుకొన్నట్లయితేమిగతాసమస్యలన్నిటిపైనా ఏవిధమైనదాపరికమూ లేకుండా చర్చించడానికి వీలవుతుందన్న అభిప్రాయం నేటి సమావేశానంతరం సర్వత్రా ఏర్పడింది.

మొదటిరోజు సంభాషణలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: భారత ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ, పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాఖత్ ఆలీఖాన్, నేటి సాయంకాలం 3 గంటలకు ప్రభుత్వ భవనంలో సమావేశమై, ముప్పుందు తమ ఉభయుల సమాలోచనల సందర్భంలో యే పంథా తొక్కాలో, యేకార్యక్రమం అనుసరించాలో షుమారు రెండు గంటలసేపు చర్చించారు. ఈ సాయంకాలం ఉభయప్రధానమంత్రుల సమావేశము, సద్భావపూరితమైన వాతావరణంలో జరిగింది. అల్పసంఖ్యాకుల సమస్యనుగురించి విపులంగాను, భారత పాకిస్థాన్ సంబంధాలను గురించి చూచాయగాను, యీ సమావేశంలో వీరు చర్చించినట్లు తెలియ

(2-వ పేజీ చూడుడు)

'మనప్రాచీనకళాకౌశలాన్ని సహకారోద్యమం ద్వారా సంరక్షించుకోవాలి'

అధికాహారోత్పత్తి ప్రాధాన్యం: భారత సహకార సంఘాల సభలో రాజేన్‌బాబు ఉద్బోధ

ఢిల్లీ, ఏప్రిలు 2: 'దేశంలోని ఆహారోత్పత్తి కార్యక్రమాన్ని సహకారోద్యమం ద్వారా విస్తృత పర్చటం మీద దేశంయొక్క భవిష్యత్తు ఆధారపడివుంది' అని భారత రిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ ఈవేళ ఇక్కడ ప్రకటించారు.

బహుమతు లివ్వటానికి అఖిలభారత సహకారసంఘంవారు యేర్పాటుచేసిన ఉత్సవసందర్భంలో ప్రసంగించుతూ: 'రైతు చాలా బీదస్థితిలోవున్నాడు. పంటలు అభివృద్ధి చెందాలంటే రైతుకు నవీన యంత్రపరికరాలను ఇచ్చి, సహకార సంఘాలు మొదలైన వ్యవస్థల ద్వారా తగిన పెట్టుబడిని లభింపజేసి సాయపడాలి' అన్నారు.



సహకారోద్యమ ప్రదర్శనంలో బహుమతులు పొందిన వారికి అధ్యక్షులు యోగ్యతా పత్రాలు బహూకరించారు. ఆ ప్రదర్శనంలో దేశంలోని 200 సహకార సంఘాలవరకూ పాల్గొన్నాయ్.

నేటి ఉత్సవానికి, ఆఫ్ఘన్ రాయబారి నజీబుల్లాఖాన్, జి. యల్. మెహతా (ప్లానింగ్ కమిషన్ సభ్యులు), పార్లమెంటులోని ప్రముఖ సభ్యులు మరికొంతమంది హాజరైనారు.

అధ్యక్షులు ఇలా ప్రసంగించారు:

'భారతదేశంలో సహకారోద్యమం ప్రారంభమైఇప్పటికి 50 సంవత్సరాలైంది. అదిలో ఈ ఉద్యమం దేశంలోని ఒకే ఒక ప్రత్యేక వర్గానికి అప్పులివ్వటం ప్రారంభించింది. దానివల్ల కొంత అపకీర్తికి గురికావలసిరావటం, ప్రజాబాహుళ్యంయొక్క మద్దతులేకపోవటం జరిగింది.

'ఈ నాడు యీ ఉద్యమాన్ని వ్యవసాయరంగానికి

(2-వ పేజీ చూడుడు)

అ. భా పౌరస్వత్వ సభ

పాట్నా, ఏప్రిల్ 2: అఖిలభారత పౌరస్వత్వ మహాసభ ద్వితీయ సమావేశం, పాట్నాలో ఏప్రిల్ 15, 16 జరుగుతుంది.

హిందూ మహాసభాధ్యక్షుడు డా॥ ఖరే నాగపూర్‌నుంచి ఎక్కడికీ కదలరాదని రాష్ట్రప్రభుత్వ ఆంక్ష

నాగపూర్, ఏప్రిల్ 2: ఢిల్లీ ప్రవేశించరాదని ఆంక్షపడిన అనంతరం ఇక్కడకు చేరుకున్న డా॥ ఖరే, తూర్పు పాకిస్థాన్ శరణార్థులను గురించిగాని, ఇండో-పాకిస్థాన్ సంబంధాలను గురించిగాని ఎటువంటి ప్రకటన, ఎటువంటి ఉపన్యాసం ఇవ్వకూడదని, నాగపూర్ కదలి బయటకు పోరాదని సి. పి. ప్రభుత్వం శాసించింది.

ఆయన ఇంకా నాగపూరుకు వచ్చే రైలులో నగరానికి 35 మైళ్ళ దూరంలో వున్న కాటోల్ అనే స్టేషన్ చేరగానే సి. పి. ప్రజారక్షణ చట్టం క్రింద జారీచేయబడిన ఉత్తర్వు ఆయనకు అందజేయబడింది.

ఆ ఉత్తర్వులో ఈ విధంగావుంది. ఇది కాలక్రమం పట్టేదాకా (1) డా॥ ఖరే నాగపూర్ మునిసిపల్ పరిహద్దులు దాటిపోయేందుకు వీలులేదు, (2) బహిరంగోపన్యాసాలు, పత్రికలకు ప్రకటనలు ఇవ్వకూడదు.

ఢిల్లీనుంచి ఇటార్సీదాకా డా॥ ఖరేకు ఇతర హిందూమహాసభ నాయకులను ఢిల్లీ సాయుధ పోలీసుదళం తాలూకు 4 గురు పోలీసులు వెంటనంటి వచ్చారు. శ్రీవేశ పాండే అగ్రాలో దిగారు. డా॥ పర్చూరే దండావతేలను వారి స్వస్థానాలకు చేర్చడానికిగాను రాష్ట్ర పోలీసులువచ్చి తీసుకుపోయారు.

కస్తూరిబా నిధి కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: కస్తూర్బా గాంధీనిధి కార్యవర్గం ఈవేళ ఉపాధ్యక్షుడు జి. ఎ. మావ్లంకర్ గారి అధ్యక్షతన సమావేశమైంది.

గ్రామ పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి గ్రామసేవికలను తీర్చిదిద్దుచేయగలందులకై ఇండోర్ వద్ద శిక్షణాలయం ఒకటి స్థాపించాలని కార్యవర్గం నిశ్చయించింది. కస్తూర్బాగ్రామ్ అనే ఊరు ఒకటి స్థాపించి అక్కడ ఈ కేంద్ర శిక్షణాలయాన్ని నెలకొల్పటం అవుతుంది.

సర్వత్ర స్వచ్ఛమైనా, కారపోయినా,
చంద్రబింబం ఎల్లప్పుడు శోభాయమానం
గానే వుంటుంది. కాని, వనితల వదనబింబం
మాత్రం వృష్టి సర్పాలవంటి వినీలకుంతలాలతో కూడు
చున్నప్పుడే శోభిస్తుంది.
శిరోజస్పష్టికి



పామాయిల్

రేపల్లెవద్ద అ. 14; పాలకొల్లు అ. 14. అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
ఆంధ్రా ఇండియా కెమికల్స్, గ్రాండ్‌రోడ్ రోడు, కోయంబుత్తూరు ప్రాయంచి.

Announcing

రాయలసీమ మిల్సు లి.
అదవాని
ఉత్పత్తిప్రారంభోత్సవము
1950 ఏప్రిల్ 6-వ తేది ఉదయం 9-20 గం॥లకు మద్రాసు ప్రభుత్వపు పబ్లిక్ వర్క్సు మంత్రి గౌ॥ శ్రీ యం. భక్తవత్సలం, బి. ఏ., బి. యల్., గారిచే, జరుపబడునని ప్రకటింప సంతసించుచున్నాము.
రాయలసీమలోని చేనేతపనివారి ప్రయోజనార్థము రాయలసీమలో పండిన ప్రత్తినుంచి పారిశ్రామికపద్ధతిని నూలు తయారుచేయుటకు రాయలసీమప్రజలచే నెలకొల్పబడిన స్పిన్నింగ్ మిల్లు ఇది ఒక్కటే ఒకటి
కృష్ణదేవరాయ బ్రాండ్
ప్రత్తినూళ్లు ప్రవేశపెట్టుచున్నాము.

Introducing
KRISHNA DEVA RAYA BRAND
COTTON YARNS

THE RAYALASEEMA MILLS LTD. ADONI

గంటల పంచాంగం

వికృతి సం॥ చైత్ర బ॥ ద్వితీయ 1950సం ఏప్రిల్ 4 మంగళవారం

మం॥ద్వితీయ సా-7 8 స్వా రా 2 59 వ్యాం ప 10-42 ల 12-7 కు.

బ తృతీయ ఏ ప్రిల్ 5 బుధవారం

బు॥-తృతీయ ప 8-39 విశా రా 12-28 వ్యాం ప 7-58 ల 9-24 కు తె 4-1 ల 5-28 కు.

ఆంధ్రపత్రిక

వికృతి సం॥ చైత్ర బ॥ ద్వితీయ మంగళవారం

అడవుల అభివృద్ధి

"భారత పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థములు అన్నియు చాలవరకు దేశముననె లభించును. అంతేగాదు. దేశములో తయారగు వస్తువులకు తగిన విక్రయశాలలు కూడ ఈ దేశమునందే గలవు. రష్యా అమెరికాలకు తప్ప ప్రపంచములో మరి ఏ దేశమునకు ఇట్టి సౌకర్యములు లేవు. జాగ్రతతో, వివేకముతో ప్రణాళికలను తయారుచేసి పరిశ్రమలను నడిపించుటె నేడు భారత దేశమున ముఖ్యముగ జరుగవలసిన పని" లని భారతప్రభుత్వ పారిశ్రామిక సలహాదారు ఎస్. ట్రాన్ వెల్లడించిన అభిప్రాయములు యథార్థస్థితిని చిత్రించెనని మొన్నటి దినము డేహ్రాడూన్‌లో జరిగిన ఆటవిక కళాశాల స్నాతకోత్సవ సందర్భమున ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్ చేసిన అమూల్య ప్రసంగము ధృవపరిచినది.

ప్రకృతి సంపద భారత దేశమునకు అపారముగ గలదు. ఇంతవరకు ఆ సంపదను సద్వినియోగము చేసుకొనుటకు ఎట్టి ప్రయత్నము జరుగుటలేదు. దేశ ఆటవిక సంపదను అభివృద్ధి చేయువిషయమునను ఇంతవరకు పనిమియు జరుగలేదని సర్దార్ పటేల్ ప్రసంగము స్పష్టము చేయుచున్నది.

సస్యాభివృద్ధి పథకముక్రింద అడవులను సైతము చదునుచేసి ఆ ప్రాంతమును సాగుకు తీసుకొని వచ్చుట జరుగుచున్నది. ఇందువలన మున్ముందు రాగల ప్రమాదము లెట్లుండునో సర్దార్ పటేల్ తమ ప్రసంగమునందు వివరించిరి. దేశమునందు "శీతోష్ణస్థితిని క్రమబద్ధముగ" చేయుటలో అడవులు ఎంతగ ఉపయోగపడునో, నిన్న మొన్నటివరకు సుక్షేత్రములుగనున్న ప్రాంతములు బీడువారిపోకుండ, ఎడారులుగ మారిపోకుండ చేయుటకు అడవులు యెట్లు ఉపయోగపడగలవో కూడ ఉపప్రధానమంత్రి వివరించిరి.

నేడు దేశమునందున్న అడవుల విస్తీర్ణ మింకను వృద్ధి కావలసియున్నది. వర్షాభావముచే పంటలు పోవు ప్రాంతములందు శాస్త్రీయ పద్ధతులపై అడవు ను వృద్ధి చేసిన ఈ దుస్థితి కొంతవరకు తొలగిపోగలదు. అటవీ శాస్త్రపరిశోధనలు చేసి పట్టభద్రులైన విద్యార్థులు చేయవలసిన పని ఇది. పాత అడవులను సిర్మూలించుటతోబాటు కొత్తఅడవులను పెంచవలసియున్నదని ఇప్పటి విస్తీర్ణములో మూడవవంతు ఇకను ఎదుగవలసియున్నదనియు, అ ధ్యక్షులు శాస్త్రీయ పద్ధతులపై వ్యవసాయం టకు విద్యార్థులు పూనుకొనవలసియుండునని సర్దార్ పటేల్ ఉద్బోధించిరి.

ఇటీవల జరిగిన ఆసియాప్రాంత ఆటవిక మహాసభయందు అడవులను వినియోగపరచుకొను విషయమునను, వృద్ధి చేయు విషయమునను వివిధ దేశముల ప్రవీణులు ఒక పథకమును తయారు చేసి యుండిరి. దేశపరిస్థితిని గమనించి, ఆ పథకములను అనువర్తింపచేయుటలో విద్యార్థులు తమ శాస్త్ర విజ్ఞానమును ఎక్కువగ వినియోగించుకొనవలసి యుండును. అడవుల విషయమున ప్రభుత్వము ఒక క్రమపద్ధతిని, ఒక ఖచ్చితమైన విధానమును అనుసరింపవలసిన అవసరము నేడు అధికముగ గలదు. ఉత్తర ప్రదేశమున వేలాది ఎకరములు ఎడారిగ మారిపోనున్నది. ఆ ప్రమాదమును నివారింపకున్న సస్యాభివృద్ధి పథకము ననుసరించి ఎంత అదనపు భూమిసాగుకు వచ్చినను, ఆహారసమస్య పరిష్కారము గాదు.

హిందూ ధర్మశాస్త్ర క్రోడీకరణ చట్టం

ప్రజాభిప్రాయ సేకరణకు త్వరలో అనధికారసమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18: హిందూ ధర్మ క్రోడీకరణ చట్టం విషయంలో ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవటానికిగాను ఏప్రిల్ 14 వ తేదీన ఒక అనధికార సమావేశం జరగబోతున్నట్టు, న్యాయ శాఖా మంత్రి డాక్టర్ అంబేద్కర్ ఈ వేళ పార్లమెంటులో ప్రకటించారు. డిసెంబర్ 19 వ తేదీన ప్రధాని నెహ్రూ, పార్లమెంటులో చేసిన వాగ్దానాన్ని పురస్కరించుకుని యీ సమావేశాన్ని యేర్పాటు చేస్తున్నట్టు, సంఘంలోని అన్ని వర్గాల వారికీ సమావేశంలో ప్రాతినిధ్యముండే లాగు ప్రయత్నాలు జరుగుతున్నట్టూ తెలియజేశారు.

శ్రీమతి అమ్ము స్వామినాథన్: ఈ చట్టం మొగవాళ్లలోకంటే, స్త్రీలలో ఎక్కువ మార్పు తీసుకురావటానికి సావకాశం వుంది.

(సభలో నవ్వులు)

ఈ సభలో స్త్రీల ప్రసక్తి యేది వచ్చినా అంతా నవ్వుతున్నారు. ఈ విషయంలో అధ్యక్షులు తగిన రక్షణ నిప్పించాలని కోరుతున్నాను.

14వ తేదీ సమావేశంలో దేశంలోని మహిళా సంఘాలకు తగిన ప్రాతినిధ్యముంటుందా?

అంబేద్కర్: అవ్వకుండావుంటుంది.

దేశబంధు గుప్తగారు: సమావేశానికి ఆహ్వానితులైన వారిలో ఈ చట్టానికి వ్యతిరేకంగా వున్నవారెంతమంది.

అంబేద్కర్: ఈ సమావేశంలో, సెలెక్టుకమిటీ సభ్యులూ, పార్లమెంటు సభ్యులు కొంతమంది, ప్రజాప్రతినిధులు కొంతమంది పాల్గొంటారు.

దేశబంధు గుప్తగారు: రాను న్న కుంభమేళోత్సవాల నిమిత్తం కొంతమంది ఈ సమావేశాన్ని వాయిదా వేయాలని కోరినవారెవరైనా వున్నారా?

అంబేద్కర్: ప్రభుత్వానికి యిలాంటి అభ్యర్థనలేవీ రాలేదు. అలాంటి పత్రికా ప్రకటన మాత్రం ఒకటి చూచాను.

ఆనంతశయనం అయ్యంగారు: సెలెక్టు కమిటీనుంచి ప్రతినిధులను ఏవిధంగా తీసుకుంటారు. చట్టానికి వ్యతిరేకంగావున్నవారిని వదిలేయటం జరుగుతుందా?

అంబేద్కర్: ఒకర్ని తీసుకోవాలనీ మరొకర్ని తీసుకోరాదనీ అలాంటి పక్షపాత దృష్టి యేదీ లేదు.

అమెరికా సంచార రాయబారి డా॥ జీసప్

వాషింగ్టన్, ఏప్రిల్ 2: అమెరికా సంచారరాయబారి డా॥ జీసప్ కిమ్యూనిష్టు అభిమాని అని లోగడ రిపబ్లికన్ సెనేటర్ మెకార్తీ చేసిన ఆరోపణ నేడు మళ్ళీ ప్రస్తావించబడ్డది. అమెరికా ప్రభుత్వం తిరుపుర అంతర్జాతీయ అణుసమస్యలన్నిటినీ పరిశీలించి విదేశాంగమంత్రి ఎచిసన్‌కు సలహా లిచ్చే బాధ్యత జీసప్‌కు అప్పగించిన సందర్భంలో అమెరికా ప్రభుత్వం అతనికి కొన్ని అణు రహస్యాలను వెల్లడించింది. అమరూనాస్పదమైన వ్యక్తికి, అమరూనాలు నివారణకానిదే అణు రహస్యాలను వెల్లడించరాదని రిపబ్లికన్ సెనేటర్ హికన్ లూపర్ నేడు విమర్శించాడు.

ఫ్రెంచి ఇండియా విమోచనోద్యమం: కారైకాల్‌లో ప్రారంభం: ఇండియా అంతటా శాఖలు

కారైకాల్, ఏప్రిల్ 2 ఫ్రెంచి ఇండియా విమోచనోద్యమం పేర ఒక ఉద్యమం ఇక్కడ ప్రారంభించారు దీని తాలూకు కార్యాలయాలు ఇండియా అంతటా నెలకొల్పుతారు.

స్థానిక నాయకులు పట్టి స్వార్థపరులన్నూ, ప్రజాక్షేమాన్ని పాటించనివారినూ అరికట్టటం, తామీ ఉద్యమాన్ని ప్రారంభించవలసివచ్చినట్లు ఉద్యమ నాయకులు పేర్కొంటున్నారు.

ఈ ఉద్యమ నాయకులు తమ పేర్లను అజ్ఞాతంగా వుంచదలచుకున్నారు. వీరిలో ఎవరు ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపదలచినా, కారైకాల్ నుంచి వెలువడే 'స్టార్' అనే తమిళ వారపత్రికకు వ్రాయవలసిందిగా కోరారు.

"నిర్మూలనం కన్న నిర్వాణం ఎక్కువగా జరగాలి"

అటవీశాస్త్రకళాశాలస్నాతకం: ఉపప్రధాని సర్దార్ పటేల్ ఉద్బోధ

డేరాడూను, ఏప్రిలు 2: "మనము నిర్మూలించెడానికన్నా మనము నిర్మాణముచేయునట్టిది ఎక్కువగా ఉండవలెననే ప్రధానలక్ష్యముతో మనము పనిచేయవలెను కృషికి యోగ్యమైన భూమి నంతను మనము వినియోగపరచవలెను. ప్రయోజనకరమైన అరణ్య వృక్షసంపదను అట్టిభూమిలో వృద్ధిచేయవలెను. లేదా అట్టి అరణ్యప్రాంతములను పంచభూతములను ప్రచండశక్తుల నెదురొడ్డగల అంగరక్షులుగా తయారుచేయవలెను. వర్షం, వాయు, ఉత్పాతములను ఇసుక దుమారములను ఎదురొడ్డగల ప్రదేశములుగా నుండవలెను", అని డేరాడూనులోని అరణ్యశాస్త్రకళాశాలయొక్కయు అటవీ పరిశోధనాసంస్థయొక్కయు పట్టభద్రుల స్నాతకపరిమత్తునందు నేడు డేరాడూనులో ఇండియా ప్రభుత్వ ఉపప్రధానియగు సర్దారు వల్లభాయ్‌పటేల్‌గారు తమ స్నాతక హితోపన్యాసములో చెప్పిరి. కొన్ని అనివార్య కారణములవల్ల సర్దారుపటేలుగారు హాజరు కాజాలనందున అడవులయిన్‌స్పెక్టరు జనరలగు యం. డి. చతుర్వేది పటేలుగారి యుపన్యాసము సభలో చదివిరి. సర్దారు పటేలుగారి యుపన్యాసమునందు యీ క్రింది విషయములను చెప్పిరి.

మన దేశైశ్వర్యమును పెంపొందించవలెనంటే మన అడవులలోని వస్తుసంపదను అత్యధికముగా వినియోగపరచవలెను

ఈ అరణ్య దోపాద శాస్త్రకళాశాలయందు శిక్షణపొందినవారు ప్రభుత్వోద్యోగమును నిర్వహింపవలసి యున్నారు. ఈ ప్రభుత్వోద్యోగము తాము నిర్వహింపదలంచిన ఒక వ్యవహారధర్మముగా భావించవలెనేగాని జీవితోపాధికి లభించిన సుంచి అవకాశముగా భావించరాదు.

నేను అనేక వ్యవహార కార్యములయందు తెరపి లేకుండా మునిగి యుండుటవల్ల స్వయంగా యీ సభకు హాజరు కాజాలనందుకు చింతించుచున్నాను. నేను సభకు హాజరు కాజాలనందుకు గాను ఆశాభంగం కలిగియుండవచ్చును కాని, నేను రాజాలకపోవుట నాకే ఎక్కువ అశాభంగంగా ఉంది. డేరాడూనులోని అరణ్యశాస్త్ర కళాశాల చిరకాలంనుంచి పిలిచేయుచున్నది. నిన్న నేను పలవనికాను. 72 సం॥ క్రిందట ఇది చిన్న సంస్థగా ప్రారంభమైనది. ఇటీవల పరిశోధనాలయమునందు అనేక అమూల్య పరిశోధనలు జరిగినవి.

అడవులలోని వస్తువులను ఉపయోగించుకొనుటకై మానవులు అనాటి వృక్షములను తేలికగా నరికివేయుచుందురు. కాని నిర్మూలింపబడుచున్న అరణ్యమును తిరిగి పెంపొందించుటపై శ్రద్ధవహింపరు. కాని చేదింపబడే అరణ్యప్రాంతమును తిరిగి వృద్ధిచేయవలెననే సంకల్పము యిటీవల కలిగినది. నిర్మూలిత మహారణ్యమును తిరిగి పెంచుటకు ఒక పథకము ననుసరించి పని చేయవలెను. గృహనిర్మాణానికి కావలసిన చెక్కలు కలప వగైరా మన పెద్ద భవనాలకు గాని చిన్నగుడిసెలకు గాని అడవులలో నుంచి లభించవలెను. కాని, యీ అరణ్యప్రాంతములయెడల ప్రజలకు ప్రత్యేక మైన శ్రద్ధ తక్కువ.

భారతదేశములో 1,71,000 చదరపు మైళ్ళ విస్తీర్ణముగల అటవీ ప్రాంతిమకలదు. దేశములోని మొత్తము భూప్రదేశాల్యంలో నూటికి 22½ వంతు అరణ్య ప్రాంతిముగా నున్నది. మన దేశంలో నివసించే ప్రజల అవసరములకు తగినంత అరణ్య వృక్ష సంపదలేదు. అంతేకాదు. అరణ్యములుండుటవల్ల దేశయొక్క శీతోష్ణస్థితి వ్యత్యయముగా మారుచుంది. వర్షాభావమునకు అరణ్యముల అభివృద్ధి అవసరము. ఈ శీతోష్ణ సమతత్వమునకై మనకు ఉండవలసినంత అరణ్య ప్రాంతములేదు. ఇప్పుడున్న ప్రాంతములోని మూడోవంతు ప్రాంతము ఇంకా అధికంగా మనకు ఉండాలి. తూర్పుకోస్తాలో మూడేడ్లనుండి అనావృష్టి ఏర్పడింది. గుజరాతులోను పొరాష్ట్రంలోను వర్షములు నిలకడగా ఏటేటా కురియుటలేదు. రాజపుత్ర స్థానంలోని ఎడారి విస్తరించుచున్నది. కనుక దీనికి ప్రతిక్రియలుగా అరణ్య ప్రాంతమును వృద్ధి చేయ్యాలి. దేశారిష్టములను తొలగించాలి వెనుకటి రాష్ట్రము లన్నింటియందును కలిసి అడవులవల్ల లభించుచుండినరెవిన్యూ రూ 10½ కోట్లు. అడవులలో ఉత్పత్తియగు ముడివస్తువులు కొన్ని పరిశ్రమలకు అక్కరకువచ్చుచున్నవి. అట్టి ముడివస్తువులు అడవులలోనుండి ఛేదించి తీసికొని రావడంకంటే తిరిగి అది అధికంగా అడవులలో ఉత్పత్తిఅయ్యేటట్లు చెయ్యాలి. నేను కేవలము న్యాయవాదిగా నా జీవితవృత్తిని స్వీకరించియుంటిని. నేను అరణ్యశాస్త్రంలో ప్రవీణుడనుకాను కాని, శాస్త్ర ప్రవీణుడనబడేవారుకూడా అపారమైన శాస్త్రజ్ఞానమనెడి సముద్రతీరములో ఏవో కొన్ని గుల్లలు ఏరుకొనుచున్నటువంటి వాడేగాని శాస్త్ర సముద్రమును తరించిన వాడుకాదు అదిన్నీగాక శాస్త్రవేత్త తన శాస్త్రజ్ఞానమును సద్వినియోగంచేయనియెడల, అజ్ఞానం నిరుపయోగం-సామాన్య జనులతోనే శాస్త్రవేత్త వ్యవహరించాలి. ఎండిపోయిన జ్ఞానం పామరులకే ఉపకరించాలి అజ్ఞానులే జ్ఞానులకు ఉపకరణములు కనుక, అజ్ఞానులైన పామరజనాన్ని శాస్త్ర ప్రవీణులైన మీరు సవ్యంగా వినియోగించుకోవాలి. మీరు ప్రజలకు సేవచేయుటకై ప్రభుత్వోద్యోగధర్మములను నిర్వహించవలెను. అల్పవ్యయముతో అత్యధిక లాభమును సాధించాలి. మీరు యీ కళాశాలయందు ఉత్తీర్ణులైనందుకు మిమ్ముల నభినందించుచున్నాను.

ఇండియా ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి జయరాందాసు దౌలతరాము గారు యీ స్నాతకసభకు మత అభినందనసందేశమును పంపిరి.

అటవీ శాస్త్రవిద్యా శిక్షణ డైరెక్టరు అగర్వాలుగారు 1948-50 సం॥కు సంబంధించిన యీ డేరాడూను కాలేజీల విద్యాశిక్షణనూర్చి తమ నివేదికను సభలో చదివిరి. ఈ కళాశాలలందు నేపాలునుంచి వచ్చిన విద్యార్థులు 100 మంది లేంజర్ల శిక్షణ పొందిరి. సింహళమునుంచి వచ్చిన ముగ్గురు విద్యార్థులు మరి నేపాలునుంచి వచ్చిన ఒక విద్యార్థియు ఉన్నతశిక్షణ పొందిరి. పరిషియాలుండేకూడా కొందరు విద్యార్థులు చేర్చుకోబడుచున్నారు. భారతదేశములోని వివిధరాష్ట్రాలవిద్యార్థులకు యీ కళాశాల ఉపయోగపడుచున్నది.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: పనుకబడిన ప్రాంతాలలో అరణ్యసంపదను అభివృద్ధి చేసి సద్వినియోగం చెయ్యాలని, కొయ్యదేరెజిను మొదలైన వస్తువిశేషాలను ముడిసరుకుగా ఉపయోగించుకొనే పరిశ్రమలనేకం తత్ఫలితంగా వ్యాప్తి చెందగలవనీ, ఆహార వ్యవసాయసంస్థ నేడొక నివేదికలో సూచించింది.

వ్యవసాయ సమితి అర్థికాభివృద్ధి ఉపసంఘం ఏప్రిల్ 17 వ తేదీన సమావేశమై ఈ నివేదికను పరిశీలిస్తుంది. పనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధి పథకాల నిర్వహణకు కావలసిన సహాయం ఎలా సంపాదించడం అన్న విషయమై కూడా ఈ కమిటీ సిఫార్సులు చేస్తుంది. అరణ్య సంపద వినియోగంద్వారా అంతర్జాతీయ వాణిజ్యం అభివృద్ధి చెందటమే గాక గ్రామ ప్రాంతాలలో ప్రజల జీవన ప్రమాణం కూడా బాగుపడగలదు. భూసారం కొట్టుపోకుండా కాపాడటం, కరవులను అరికట్టటం ఈ మొదలైన జాగ్రత్తలు తీసుకొన్నట్లయితే అరణ్య సంపద భాగా అభివృద్ధి అవుతుంది ప్రపంచంలో ఇప్పటికు అరణ్యజన్యమైన పదార్థాలకు కావలసినంతగి గిరాకీ ఉంది. అనేక దేశాలలో అడవులను వృథాగా నష్టపరుచుకొన్నట్లుగా, అడవులను ప్రతి దేశంలోను సరిగా పోషిస్తూ సద్వినియోగం చేసినట్లయితే, ఇప్పటికన్న దాదాపు రెండింతలు మానుకొయ్య లభించగలదు.

వైనాలో ఇర్లను లో యూ - కొయ్య సామాన్యులభించక జనం దెబ్బతగులుతూనే సరిపెట్టుకుంటున్నారు. కర్రబొగ్గులకు బదులు గడ్డి వాడుకుంటున్నారు భారత దేశంలో పరిస్థితి ఇంతకంటే కొంత నయం.

అరణ్యసంపదను అభివృద్ధి చేయటానికి తచరణ సాధ్యమైన పథకాలు వేయాలి. పథకాలు ప్రయోజనకరంగా ఉండేటట్లు చూసుకోవాలి."

నెహ్రూ - లియాఖత్ అలీ సంప్రతింపులు

(1-వ పేజీ తరువాయి)

వచ్చినది.

ఒకవంక నెహ్రూ, లియాఖత్ అలీ గారల సమాలోచనలు సాగుతుండగనే, మరో వంక, సర్ గిరిజాశంకర్ బాజ్పాయ్, యస్. దత్తు, పాకిస్థాన్ విదేశాంగ శాఖా ప్రధాన కార్యదర్శి మహమ్మదాలీ, విదేశాంగ కార్యదర్శి ఇక్రాముల్లాగారలు సమావేశమై చర్చించారు.

ఈ చర్చలు శేషు విషులంగా కొనసాగుతని రేపటి సంప్రదింపుల పరిసమాప్త్యనంతరం ప్రభుత్వ ప్రకటన వెలువడవచ్చునని తెలుస్తున్నది

పాక్ ప్రధానికి అధ్యక్షుని విందు

భారత రిపబ్లిక్ అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ పాకిస్థాన్ ప్రధాని గౌరవార్థం యీ రాత్రి విందిచ్చారు. మంత్రిమండలి సభ్యులు, ముగ్గురు సీనియర్ ప్రభుత్వోద్యోగులు యీ విందుకు హాజరైనారు.

సాయంకాలం 5-15 గంటలకు పండిట్ నెహ్రూతో సమావేశం ముగియగనే, లియాఖత్ అలీఖాన్ సరాసరి రాజఘాట్‌కు వెళ్ళి, మహాత్మాగాంధి సమాధిపై రెండు పుష్పగుచ్ఛములనుంచి, మహాత్ముని పట్ల తన భక్తి ప్రపత్తులను వెల్లడించారు. రాజఘాట్‌ను వదలి బయలుదేరేముందు రెండు నిముషముల పాటు లియాఖత్ నిశ్శబ్దంగా నిలవబడి వున్నారు. పాకిస్థాన్ విదేశాంగశాఖా ప్రధాన కార్యదర్శి, మహమ్మదాలీ, కార్యదర్శి, ఇక్రాముల్లా, ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ మహమ్మద్ ఇస్మాయిల్ గారలు మహాత్ముని సమాధిపై విడివిడిగా పుష్పగుచ్ఛములనుంచి తమ తమ గౌరవప్రపత్తులను వెల్లడించారు.

లియాఖత్ అలీఖాన్ వెంబడి, భారత విదేశాంగ కార్యాలయ ప్రధానోద్యోగి, కపూర్, అధ్యక్షుని సైనిక కార్యదర్శి చాటర్జీ రాజఘాట్‌కు వెళ్లారు. రాజఘాట్ వద్ద ఢిల్లీ పోలీసు కమీషనర్ శంకరప్రసాద్, పాకిస్థాన్ ప్రధానికి స్వాగతమిచ్చారు. లియాఖత్ సమాధి కడకు రాగానే, అక్కడ నిత్యము ప్రార్థనలుజరిపే, భక్తులు ప్రక్కకు తప్పుకొని త్రోవయిచ్చారు. పోలీసు బందోబస్తు యేర్పాటు చేయబడింది అధికారులు, పత్రికా విలేఖరులు వీరికి, నూలువడుకుతూ అక్కడ ఉన్న మహాత్ముని భక్తునికి మాత్రం అనుమతి యివ్వబడింది.

రాజఘాట్‌నుండి ప్రభుత్వ భవనానికి తిరిగి వచ్చేటప్పుడు, లియాఖతాలీ, ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయంవద్ద కొంతి తడవుకడిపాడు. పూర్వం లియాఖతాలీ నివాసభవనంలోనే యీ హైకమిషనర్ కార్యాలయం నెలకొల్పబడింది.

కలకత్తాకు రాయ్ తిరుగు ప్రయాణం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్, భారతప్రధానితోనూ, తదితర మంత్రులతోనూ, నర్మలు ముగించుకొని, యీ మధ్యాహ్నం కలకత్తాకు తిరిగివెళ్ళారు. రాయ్, మొన్న సర్వవారంనాడు ఢిల్లీ వచ్చారు. ఈయనకు గోఖలే, భారతప్రభుత్వ న్యాయకులతో, ముఖ్యంగా పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్‌గారలతో, బెంగాల్ పరిస్థితి చర్చించారు లియాఖతాలీ, పండిట్ నెహ్రూ సమాలోచన సందర్భంలో యే సంధానుసరించాలో నిర్ణయించేందుకై రేడ్క్లిఫ్ రచిన భారత మంత్రివర్గ సమావేశములకు హాజరవలసిందిగా రాయ్‌ని ప్రత్యేకంగా ఆహ్వానించడమైనది.

సర్దార్ పటేల్‌తో ప్రధాని నెహ్రూ గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2. రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత పండితు నెహ్రూ తన మంత్రివర్గ సభ్యులను రావించి, సాయంకాలం పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్‌తో జరిపిన సంప్రదింపుల దోరణిని పర్యవసానాన్ని ఎరిగించారని తెలియవచ్చింది లియాఖత్ అలీతో సాయంకాలం సంప్రదింపులు ముగియగనే, పండితు నెహ్రూ, గోపాలస్వామి అయ్యంగారు, సర్దార్ పటేలు నివాసానికి వెళ్ళి లియాఖత్ అలీతో తమ సంప్రదింపుల సైనాన్ని ఉపప్రధానికి ఎరుక పరచినట్లు తెలియవచ్చింది

సాయంకాలం అధ్యక్షుడు పాకిస్థాన్ ప్రధానికి యిచ్చిన విందు సందర్భంలో, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, అస్వస్థత కారణంగా, రాలేదు. సర్దార్ బలదేవ్‌సింగ్, జాన్‌మత్తయ్ గారలుకూడ విందుకు హాజరుకాలేదు.

లియాఖత్ అలీఖాన్ ఢిల్లీకి రాకముందు ఉదయమే, సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిత నెహ్రూ, గోపాలస్వామిఅయ్యంగారు, డా॥ బి. సి. రాయ్ సమావేశమై, ఉభయ ప్రధాన మంత్రుల సమాలోచన సందర్భంలో అవలంబించవలసిన విధానాన్ని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

అల్పసంఖ్యాకులరక్షణకు హామీ ఉండాలి

లోహియా సూచన

ఉభయదేశములలో అల్పసంఖ్యాకుల రక్షణకు భారతపాకిస్థాన్ ప్రభుత్వాలు ఒక సంధి ఒడంబడికకుదుర్చుకోవాలని, యే దేశములోనైనా, అల్పసంఖ్యాకులు అణచివేయబడిన పైన, వారిని రక్షించేబాధ్యత అధికారము, రెండుప్రభుత్వాలకు ఉండాలని, అల్పసంఖ్యాక సమస్యా పరిష్కారమునకు ఉద్దేశింపబడిన యీ ఒడంబడికకు భారత పాకిస్థాన్ ప్రభుత్వాల సర్వ స్వతంత్రాధికార ప్రతిపత్తి ప్రాతిపదిక ఆధారంగా ఉండాలని, భారత సోషలిస్టు నాయకుడు రామమనోహర్ లోహియా సూచించాడు.

ఉభయ ప్రధానమంత్రుల సమావేశం విషయమై ప్రస్తావిస్తూ వీరి సమావేశం పర్యవసానంగా, ఉద్రిక్త పరిస్థితి సమసిపోవచ్చునని ఆశిస్తున్నానని లోహియా అన్నాడు.

ప. పాకిస్థాన్ కాందిశీకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పశ్చిమ పాకిస్థాన్ నుంచి కాందిశీకులుగా వచ్చిన కొందరు ప్రముఖులు, కాందిశీక సంరక్షణ సంఘ సభలో ప్రసంగిస్తూ, శాంతి సమాధానమునకు పండిట్ నెహ్రూ అవలంబించిన మార్గం ఉత్తమ మార్గమని' ప్రకటించారు

'ఇరువురి ప్రధాన మంత్రుల సమావేశము, భారతి పాకిస్థాన్‌ల భవిష్యత్ నిబంధనలలో అత్యంత ప్రధానమైన మార్పు లేగల సమావేశమని వీరు అన్నారు.

"అతుకుల బొంతగా తయారుచేసిన శాంతిగాని, మనసు స్ఫూర్తిగా కాకుండా, యేవో అరమరలతోనూ, సంకోచములతోనూ, సమాధానానికి ప్రయత్నించడంగాని ప్రయోజనకరం కాజాలదు. ఇలాంటి ప్రయత్నంవల్ల, అసలు యథార్థంగా హృదయపూర్వకంగా సమాధానానికివచ్చే ప్రయత్నాలు భగ్నమైపోగలవు."

తమ తమ దేశాలలో, అల్పసంఖ్యాకులుగా పరిగణింపబడేవారి, హక్కులన్నింటిని గుర్తించామని, వాటిని రక్షిస్తూ, వారు శాంతిగా జీవితాన్ని గడపేటట్లు చేస్తామని, భారత పాకిస్థాన్ ప్రతినిధులవారు, మున్ముందు స్పష్టంగా ప్రకటించాలి అల్ప, అధికసంఖ్యాకుల మధ్య సమాధానానికిగాను, ఉభయులు కలసి శాశ్వతసంఘాన్ని నెలకొల్పాలి. ఈ సంఘసభ్యులు కలుసుకొని సమస్యలను చర్చించి, వారియెడ గౌరవంగా వర్తించేటట్లు ఉండాలి.

నెహ్రూ ప్రభుత్వాన్ని బలపర్చాలి

కాన్పూర్, ఏప్రిల్ 2: లౌకిక రాజ్య స్థాపనకు తీవ్ర ఉపద్రవాన్ని కల్గించే, మూఢ మతతత్వాల నెదుర్కొనుటలో, నెహ్రూ ప్రభుత్వాన్ని యావన్మందీ, ముఖ్యంగా కార్మికులు, బలపరచాలని పార్లమెంటు సభ్యుడు, షెబ్బన్‌లాల్ సక్సేనా విజ్ఞప్తి చేశాడు.

హిందూ ముస్లిం ఐక్యతాన్వేషణ అనువలుపుచేసి దేశాన్ని ముక్కలుగ గడిపివేయదలచిన విద్యార్థి 17 వ వర్ధంత్యుత్సవసభలో సక్సేనా ప్రసంగిస్తూ, "మతవిద్వేషాలను, పాకిస్థాన్‌లో ప్రవేశపెడతారనీ, దీనికి ప్రతిఫలితాలు భారతి దేశంలోగూడా కన్పించినవనీ, కాబట్టి, మహాత్మాగాంధి, గడేసేవిద్యార్థుల పక్షం వహించటకు మనస్ఫూర్తిగా అవసరమని" ఉద్బోధించాడు.

సహకారోద్యమం: రాజేన్‌బాబు ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

గృహ పరిశ్రమలకు వ్యాపింపచేయాలనే ప్రయత్నం జరుగుతూవుండటం చాలా ముదావహం. అందువల్ల క్రమేపీ ప్రజల జీవితాన్ని చూచుకొనటానికి వీలేర్పడ్డది. ఈ ప్రదర్శనంద్వారా, ప్రజలకు ఈ ఉద్యమంపట్ల కలుగుతున్న నూతనాభిలాష యెలావున్నదో మనం తెలుసుకోవచ్చును.

'సహకారోద్యమం ద్వారా సాంఘిక జీవితాన్ని గూడా సంపూర్ణంగా మార్చివేయవచ్చును.

'ఈ ఉద్యమాన్ని గురించి దేశం నలుమూలలా ప్రచారంచేయగల వ్యక్తులు ముందుకురావాలి. ఈ కార్యక్రమమంతా, కేవలం, ప్రభుత్వంమీద ఆధారపడితే జరిగేదికాదు. ప్రజలు స్వయంగా చొరవతీసుకుని పని చెయ్యాలి.

'ప్రజలయొక్క ఆదరంలేక, వస్త్రోత్పత్తిలోనూ, యితర త్రాడునూలు డా, జాతిలో అనాదిగా వున్న కళాకౌశలం నశించిపోతోంది. ఇంకా సర్వనాశనం జరగకుండా వుండాలంటే సహకార సంస్థలను విస్తృతంగా స్థాపించి తద్వారా తగిన రక్షణ తీసుకోవాలి' అన్నారు.

'ఈ ప్రదర్శనంలో వచ్చిన ఈ రకరకాల చీరలు వగైరాల అందచందాలు చూడండి; వీరంతా యే సాంకేతిక శాస్త్రాలలోనూ పోయి శిక్షణపొందినవారు కారు. తరతరాలవారు కష్టించి పెంపొందించుకున్న తమతాత ముత్తాతల కళాకౌశలాన్నే వీరుచేపట్టి పనిచేస్తున్నారు. ఈ కళాకౌశలాన్ని సహకారోద్యమంద్వారా రక్షించుకోవాలి

'దేశానికి కావలసివున్న వస్త్రోత్పత్తిలో, 4 వంతు చేనేతముగ్గాలమీదనే జరుగుతోంది. ఈ పరిశ్రమను ఇంకా యెంతో అభివృద్ధిచేయటానికి సావకాశం వుంది. అనేక రకరకాల అందచందాలతో ముచ్చటగొలిపే వస్త్రాలను నెయ్యగలవారు దేశంలో మూలమూలా ఎందరో వున్నారు.

సహకారోద్యమం వ్యవసాయరంగంలో విస్తృతమైన సేవ చేసుకోవటానికి సావకాశంవుంది. వ్యవసాయ క్షేత్రాలన్నీ చిన్న చిన్నవిగా వున్నయ్; అన్నీ పాతిరకం పనిముట్లతో పనిచేయవలసి వస్తున్నది వ్యవసాయ దారులుగనుక తమంతతాముగా సహకారసంఘాలు స్థాపించుకుంటే యీ ఇబ్బందులన్నీ తీరతవి.

'సహకారోద్యమాల ద్వారా కృషి పద్ధతి ఉత్పత్తి నిక్రయాలు జరిగితే రైతులు పైకిరావటానికి చాలా సావకాశం వుంటుంది' అన్నారు.

అఖిలభారత సహకార సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి చట్టోపాధ్యాయి ప్రసంగించుతూ సహకారోద్యమంవల్ల దేశంయొక్క యిబ్బందులుతీరతాయన్నారు.

శివరావుగారు ప్రసంగించుతూ నెహ్రూ ప్లానింగ్ కమిషన్ అధ్యక్షులుగావున్న కారణంగా గృహపరిశ్రమలకు చేయూత లభించగల్గునని అన్నారు.

వస్త్రోత్పత్తిలోనూ ఇత్తడి పనిముట్ల తయారీలోనూ ప్రధాన బహుమతులు ఉత్తరప్రదేశానికి వెళ్లాయ్. విలాసవస్తువుల బహుమతి కాశ్మీరుకు వెళ్లింది నిత్యావసర వస్తువుల బహుమతి మద్రాసుకు వచ్చింది.

సహకారోద్యమం: వి. వి. గిరిగారు ఉద్బోధ

త్రింకోమలీ, ఏప్రిల్ 1: సిలన

మదరాసురాజ్యంలో ఆహారోత్పత్తి

విజయవాడలో కలెక్టర్ల సమావేశం

మదరాసు, ఏప్రిల్ 2: మదరాసు రాజ్యములో ఆహారస్థితిగురించి, ఆహారోత్పత్తి అభివృద్ధిగురించి సమీక్షించుటకు ఆహారోత్పత్తి కమిషనర్ ఏప్రిల్ నెలలో మూడు సమావేశములను విజయవాడ, మదరాసు, మధురలలో జరుపుచున్నారు.

ఏప్రిల్ 6 న విజయవాడలో జరుగు సమావేశమునకు కృష్ణా, గుంటూరు, నెల్లూరు గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో ఆహారోత్పత్తికి సంబంధించిన స్పెషల్ డిప్యూటీవు ఇంజనీరు, జిల్లా వ్యవసాయోద్యోగులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యెదరు.

ఏప్రిల్ 11 న మదరాసులో జరుగు సమావేశమునచంగల్పట్, ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాట్, సేలం, నెలూరు, చిత్తూరు, విశాఖపట్నంజిల్లా కలెక్టరు, జిల్లా వ్యవసాయోద్యోగులు, ఎగ్జిక్యుటీవు ఇంజనీర్లు పాల్గొనెదరు. మూడవ సమావేశము ఏప్రిల్ 18 న మధురలో జరుగును.

ప్రత్యామ్నాయ ఆహార పదార్థాల ఉత్పత్తి

వ్యవసాయ సంఘసభలో విచారణ

పాటియాలా, ఏప్రిల్ 2: వ్యవసాయ పరిపోషణ సంఘమువారు తెల్పరించిన శాఖన్న ప్రత్యామ్నాయ ఆహార పదార్థాల అభివృద్ధిగూర్చి చర్చించిరి. చిలగడ, ఆలు వెలము మున్నగు ప్రత్యామ్నాయ ఆహారములను యితోధికముగా ఉత్పత్తి చేయవలెనని సలహా నిచ్చుటకు పూర్వము వాటి ఆహార విలువను పరిశీలించవలెనని అధ్యక్షులగు సర్దార్ దతార్ సింగ్ గారు అభిప్రాయపడిరి. ఐనప్పటికి చిలగడ, బంగాళాదుంప, పచ్చ అరటి మున్నగునవి పుష్టికరములగు ఆహారములని ఖచితముగా తేలువరకే బుజుకగుటచేత వానిని అధికముగా పండించ బూనుకొనవలెనిరి. ఆహారధాన్యములపై ఒత్తిడి తగ్గించుటకు మాను ఫల వృక్షములను పెంచు అవకాశమును పరిశీలించవలెనని సభవారు రాష్ట్రీయ ప్రభుత్వములను కోరిరి. ప్రశస్తమైన విత్తనములు తగినంతగా సకాలమున దొరకునట్లు చేయుటకు బ్రిటన్, అమెరికా, బ్రిటన్లలో అమలులో నున్న శాసనములవంటి శాసనమును గావించవలెనని సభవారు సలహా యిచ్చిరి. విత్తనములను పరీక్షించు పరిశోధనాలయములను వివిధ ప్రాంతములలో నెలకొల్పు టవసరమని సభ సభవారు నొక్కి చెప్పిరి.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వాదులపై శిక్షణచర్య

లక్నో, ఏప్రిల్ 2: మహజహాన్పూరులో అధికార కాంగ్రెస్ కమిటీకి పోటీగా మరియొక కాంగ్రెస్ కమిటీని ఏర్పరుచుంటిరను ఆరోపణపై ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గమువారు ఆరుగురు కాంగ్రెస్ వాదులను సస్పెండు చేసియున్నారు.

కాన్పూరు కాంగ్రెస్‌వాదిపై చర్య

లక్నో, ఏప్రిల్ 2. కాంగ్రెసును, కాంగ్రెస్ వాదులను దూషించు కాన్పూర్ నుండి వారపత్రిక 'రామరాజ్యము'తో సంబంధము కలదను ఆరోపణపై కాన్పూరు కాంగ్రెస్‌వాది శ్రీ గజపతి రాయ్ గుప్తాగారు సం॥ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నుండి సస్పెండుకుండి రెండు సంవత్సరాల పర్యంతము తొలగింపబడెను.

గేవ్ ఎడారిలో యూదుల హత్య: అరబ్బుల చర్య

టెలవివ్, ఏప్రిల్ 2: శుక్రవారం నాటి రాత్రి దక్షిణ నెగేవ్ ఎడారిలో, జిప్టు సరిహద్దు సమీపాన వాడీపాలాలా వద్ద అరబ్బులు మాటునుండి అయిదుగురు యూదులను హత్యచేశారు.

హతులైనవారిలో ముగ్గురు ఇజ్రేలీ పౌరులు, ఇద్దరు పౌరులు.

ఒక సైనికవిమానం దక్షిణంగా నిరిమ్ పోయి దగ్గరగా వైన్ తగిలి ధ్వంసమయింది. మరొకదానికు ఆదారిదే మామూలు గాటారుకారులో వచ్చుచున్న వారు హతులైన సైనిక శకటాన్ని అయిదు బాలనూ చూశారట. అయిదుగురు కాల్చి చంపబడ్డారట. ఒకని పాదరక్షలు తీసివేయబడినవి.

మైను చేలిన అనంతరం అరబ్బులు యూదులను హత్యచేశారని ఇజ్రేలీ విచారణ కర్తలు చెబుతున్నారు. ఐక్యరాజ్య సమితిప్రతినిధి ఇజ్రేలు ప్రభుత్వం తీవ్రమైన ఖండనం తెలియజేసింది. కర్తవ్యం లోచించడానికి ఇజ్రేలు ఈజిప్టు సంధి సమితిని సమావేశ పరచుచున్నది.

ఏప్రిల్ 2-వ తేదీన పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీఖాన్ న్యూ ఢిల్లీ వచ్చినపుడు పాలం విమానాశ్రయంవద్ద భారతప్రధానమంత్రి పండిట్ నెహ్రూ స్వాగతం చెప్పారు.

ఇండియా పాకిస్థాన్ సమస్యపై అఖిలపక్ష సమావేశం

జయప్రకాశ్ సూచన: నెహ్రూ సుముఖత

కలకత్తా, ఏప్రిల్ 2: తూర్పు పాకిస్థాన్‌లో యిటీవల జరిగిన మతకలహముల ఫలితంగా, భారత పాకిస్థాన్లమధ్య ఉత్పన్నమైన సమస్యలను చర్చించేందుకు అఖిలపక్ష సమావేశమును యేర్పాటు చేయుటకు పండిట్ నెహ్రూ నైతికంగా సమ్మతించాడు. ఈ అఖిలపక్ష సమావేశమును సంకల్పించినది భారత సోషలిస్టుపార్టీ నాయకుడు జయప్రకాశ్ నారాయణ.

మార్చి 18 వ తేదీన జయప్రకాశ్ నారాయణ్ ఢిల్లీలో పండిట్ నెహ్రూను కలుసుకొని, తనసంకల్పంవిషయం చెప్పాడు. అప్పటినుంచి నెహ్రూతో, జయప్రకాశ్ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉన్నారు. అఖిలపక్ష సమావేశం యేర్పాటు చేయుటలో, కొన్ని యిబ్బందు లెదుర్కొనవలసి ఉన్నప్పటికీ, సంకల్పాన్ని కొనసాగించ వలసిందని, పండిట్ నెహ్రూ జయప్రకాశ్‌కు వ్రాశారు. ఈ సమావేశం విషయమై పండిట్ నెహ్రూను జయప్రకాశ్ మళ్ళీ కలుసుకొంటాడో లేదో, నిశ్చయంగా తెలియలేదు అయినా మళ్ళీ నెహ్రూను జయప్రకాశ్ కలుసుకొనే అవకాశం లేకపోలేదు. జయప్రకాశ్ కలకత్తాలోనూ, వివిధ కాంగ్రెసేతర శిబిరాలలోనూ, పర్యటన ముగించాడు. రేపు ఉదయం లక్నో బయలుదేరుతాడు. అక్కడ సోషలిస్టు పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొంటాడు.

నారాయణ్, యీ వేళ కాంగ్రెసేతర సహాయ సంఘాల తాలూకు ప్రతినిధులను, కొందరు ముస్లిం కార్యకర్తలను కలుసుకొని సంభాషించారు సిమ్మట టిటూఘర్‌లోని కాంగ్రెసేతరులకు సహాయం చేయడానికి జరిగే యేర్పాట్లను చూచాడు. తిరిగి ఏప్రిల్ 16 న కలకత్తాకు వస్తాడు.

మౌంట్‌బాటెన్ సతి లండన్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: లేడీ మౌంట్‌బాటన్ నేడు విమానములో లండనుకు బయలుదేరి వెళ్లెను. దూరప్రాచ్య పర్యటనానంతరము ఆమె మార్చి 22 న ఢిల్లీకి వచ్చియిచ్చుట 10 రోజులుండెను. ప్రధాని పండిత నెహ్రూగా, ఆయనకుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ, అధ్యక్షుని మిలిటరీ సెక్రటరీ, భారతదేశమునందలి బ్రిటిష్ హైకమిషనరు విమానాశ్రయమునకు వచ్చి ఆమెను సాగనంపిరి.

నేపాల్‌లో సత్యాగ్రహ సంకల్పం

బెనారస్, ఏప్రిలు 3: నేపాల్ ప్రజాస్వామిక సమస్యవైపు ప్రపంచ దృష్టిని ఆకర్షించేలు, త్వరలో తమపార్టీ ఒక ఉద్యమాన్ని ప్రారంభించబోతున్నట్టు నేపాల్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ రెగ్మీ తెలియజేశ యిక్కడ ప్రకటించారు.

ఇండియా మొదలైన దేశాలు తమపట్ల చూపుతున్న ఉపేక్షాభావానికి వీరు తమ సంతాపాన్ని వెలిబుచ్చారు. త్వరలో ఢిల్లీకివెళ్లి, ఈ విషయమై ప్రధాని నెహ్రూతో సంప్రదించనున్నట్టు తెలియజేశారు.

ప్రకాశంగారిపై కాంగ్రెస్ క్రమశిక్షణ చర్య సమస్య

రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో ప్రస్తావన: సభ్యులదొరలి

చిత్తూరు, ఏప్రిల్ 2: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం నేడిక్కడ ఆచార్య ఎన్. జి. రంగాగారి అధ్యక్షతక్రింద రహస్యంగా సమావేశమైనది. టి. ప్రకాశంగారు తనపై కాంగ్రెసు అధిష్ఠాన వర్గం తీసుకోదలచిన క్రమశిక్షణ చర్య విషయంలో తానేవిధంగా ప్రవర్తించనిశ్చయించాలో కార్యవర్గానికి విశదీకరించినట్లు తెలుస్తున్నది.

తన ప్రవర్తనను ఆం. రా. కాంగ్రెసు హృదయపూర్వకంగా ఆమోదించాలనీ, సభ్యులు తనపై సానుభూతి కలిగి ఉన్నారని ప్రకాశంగారు చెప్పినట్లు, సభలో ఈ విషయమై చర్చజరిగినట్లు తెలుస్తున్నది.

ఈ విషయం కాంగ్రెసు అధిష్ఠాన వర్గం చేతుల్లో ఉన్నందున తానేమి చెప్పలేనని రంగాగారు తెల్పి ప్రశ్నించిన పత్రికా విలేఖరులతో చెప్పారు.

కొందరు సభ్యులను విలేఖరులు ప్రశ్నించగా, ప్రకాశంగారి, కాంగ్రెసు అధిష్ఠాన వర్గంవారి బలాబలాలమీదనే ఫలితం ఏ విధంగా ఉంటుందో చూడాలని తాము నిరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇతరుల జోక్యంతో నిమిత్తం లేదనికూడా వారన్నారు.

ప్రకాశంగారి లేఖ

చెన్నపట్నం, ఏప్రిల్ 3: రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు రంగాగారికి ప్రకాశంగారు నిన్న జాబు వ్రాయుచూ శంకరరావుదేవ్‌గారు తమకు వ్రాసిన లేఖను, తమ సమాధానమును రాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశము యెదుట వుంచవలసినదిగా తెలియజేసిరి. రాష్ట్రకాంగ్రెసు సమావేశము 29 వ తేదీన జరుపుటకు కార్యవర్గంవారు నిర్ణయించిరి. రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంలో చాలమంది రానందున ఈ లేఖలను రాష్ట్రకాంగ్రెసు సర్వసభ్య సమావేశం యెదుట వుంచవలెనని ప్రకాశంగారు కోరినటుల తెలియుచున్నది.

రాష్ట్రకాంగ్రెసు అధికారం

రాష్ట్రకాంగ్రెసువారికి శాసనసభ్యుల వ్యవహారంలో అధికారమేమి లేదనీ ఇది పూర్తిగా కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు శాసనసభ కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వ్యవహారమే ప్రకాశంగారి వ్యవహారమని ఒక రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గ సభ్యుడు తెలిపెను.

నిన్న మధ్యాహ్నం చిత్తూరునుండి మద్రాసుకు తిరిగి వచ్చిన ప్రకాశంగారు తమ ఇంటివద్ద కలుసుకున్న పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం "స్థానిక విషయాలను" గూర్చి కొన్ని తీర్మానాలు చేసిందన్నారు.

కార్యవర్గము తీర్మానించినది. ఆవిధముగా కేంద్రప్రభుత్వం బాధ్యతను వహించి దేశంలో ప్రజల ప్రాణధనములకు రక్షణ నివ్వవలసినదనీ, పౌరసత్యముల సెలకొల్పవలసినదనీ కోరి ఉన్నాము. కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని ప్రజాసహకారంలేదని కంప్లెయింటు చేయుటలో సబబులేదు. ప్రజా సహకారం ఉన్నందువల్లనే ఇంతవరకు కమ్యూనిస్టులు తమ రాజ్యమును స్థాపించుకొనలేకపోవుటయు, వారి ప్రజాకోర్టుల శిక్షల ప్రహసనముల నమలుపరచలేకపోవుటయు జరిగినది.

అక్కడికి పంపిన మలబారు పోలీసు స్పెషల్ పోలీసువారు నడుచుకోవలసిన రీతిన నడుచుకొనలేదు. వారి ధూర్త స్వభావంవల్ల, నిర్లక్ష్య వర్తనమువల్ల వారి చర్యలలో ప్రజల సానుభూతిని సంపాదించ లేకపోయినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం బాధ్యతను తీసుకొనుటకు కొంత వ్యవధి పట్టగలదు. ఈమధ్యన స్థానిక కాంగ్రెసు సంఘముల సేవాదళముల సహాయమును ప్రభుత్వము స్వీకరించవలెననియు హోంగార్డుల వృద్ధి చేయవలెననియు, ఊరు కాపు దళముల నేర్పరచవలెననియు కమ్యూనిస్టు దుశ్చర్యల అరికట్టుటకైన పోలీసుదళములో శిక్షణను నిలుపవలెననియు కోరుచున్నాను. పూర్తిగా వారు ఈ ప్రమాదమును నిరోధించలేకపోయినను, దాని నరికట్టుటకైనను తగు బందోబస్తు చర్యల చేయవలెననీ, గ్రామీణులలో ధైర్యమును పురికొల్పవలసినదనియు కోరుచున్నాను.

ప్రకాశంగారి వ్యవహారం

ప్రకాశంగారి వ్యవహారంలో రాష్ట్ర కాంగ్రెసు వైఖరి ఏమని అడుగగా "ఈ చిత్రంలో రాష్ట్రకాంగ్రెసు లేశలేదు" అని రంగాగారు తెలిపిరి.

ఆంధ్రరాష్ట్రం

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును గూర్చి అడుగగా "రాష్ట్ర కాంగ్రెసు చెయ్యవలసినంతా చేసింది. ఇక ఈ వ్యవహారం రాష్ట్ర కేంద్రప్రభుత్వ హస్తాల్లో ఉన్నది" అని రంగాగారు చెప్పిరి.

"ఆంధ్రజిల్లాల్లో కమ్యూనిస్టు ఉధృతం రాష్ట్రప్రభుత్వ శక్తిని మించిపోయింది"

కేంద్రప్రభుత్వం చేయిజేసుకోవలసిన సమయం వచ్చిందని రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

చెన్నపట్నం, ఏప్రిల్ 3: ఆంధ్రజిల్లాలలో గత మూడేండ్లుగా కమ్యూనిస్టు చర్యల చూచిన వాటిని అణచుట రాష్ట్రప్రభుత్వ అంగబలము, అనుభవమునకు మించినదని తేలిపోయినదనీ, కేంద్రప్రభుత్వము జోక్యము చేసుకోవలసిన సమయము వచ్చినదనీ, అందువల్ల కమ్యూనిస్టు చర్యలు ఉధృతముగా ఉన్న ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని హోంశాఖ పరిపాలనా బాధ్యతను కేంద్రప్రభుత్వము స్వీకరించి, ఆ విధముగా రాష్ట్రప్రభుత్వ సహాయమునకు రావలెననియు, ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు కార్యవర్గమువారు నిన్న రంగాగారి అధ్యక్షతను చిత్తూరులో సమావేశమై తీర్మానించిరి. రంగాగారు నేడు మద్రాసు వచ్చిరి.

పై తీర్మాన అంతరార్థమునుగూర్చి ఏమి చెప్పెదరని ఆంధ్రపత్రిక ప్రతినిధి రంగాగారిని అడుగగా వారిటుల తెలిపిరి.

"కమ్యూనిస్టులు అనుదినము ఏదో ఒక గ్రామముపై దాడిచేయుచున్న వార్తలు వచ్చుచునే ఉన్నవి. గత ఏడాదిగా రాష్ట్రప్రభుత్వము కమ్యూనిస్టు దౌర్జన్యమును ఎదుర్కొనుచున్నదని ఎంచబడుచున్నది.

అట్టి దౌర్జన్య చర్యల నిరోధించుటకు తీర్మానము కర్తవ్యమును బోధించుచున్నది. కృష్ణా ఉభయ గోదావరులు గుంటూరు మండలాలలో కమ్యూనిస్టుల దౌర్జన్యచర్యలు ఉధృతములో ఉన్నవి. వారి కార్యములకు గ్రామీణులు బలియగుచున్నారు. కమ్యూనిస్టులు దాడిరాకుండా ఉండుటకు కొంత సంకముగూడా వనూలుచేయుచున్నారు. ఒకరిద్దరు కమ్యూనిస్టు వ్యక్తులు చేయుచున్న ఘాతుకములు కావివి. సుశిక్షితులైన కమ్యూనిస్టు బృందములు గ్రామాలపై దాడులు చేయుచున్నారు. ధైర్యముతో కమ్యూనిస్టులకు సామ్మునివ్వ నిరాకరించి ఎదిరించినవారిపై కమ్యూనిస్టులు పగ చూపించుచున్నారు. తమకుగూర్చి అచూకీ ఇచ్చినారని అనుమాన మున్నవా ఆయుధములు ఇవ్వనివారిని, కమ్యూనిస్టుల దుశ్చర్యల బట్టబయలుచేసి పోలీసులకు గుట్టు నిచ్చినవారిని కమ్యూనిస్టులు అంతము చేయుచున్నారు. స్థానిక పోలీసులు చేసిన రక్షణచర్యలు విఫలములైనవి. కమ్యూనిస్టుల ఘాతుకాలనుండి ప్రజలకు రక్షణ కనిపించలేదు. సేవాదళముల కాంగ్రెసు సంఘముల సహాయమును స్వీకరించుడని ప్రభుత్వమునకు చేసిన వినతులు పెడచెవిన పెట్టినారు. కాంగ్రెసు సేవాదళము వారికి ఇంకా శిక్షణఇచ్చి పూర్తిగా ఆయుధము లిచ్చి, ప్రభుత్వ శిక్షణక్రింద ఉపయోగించుకోమన్నమాటలు వారు పట్టించుకున్నారు కారు.

ఈ అంతర్యుద్ధమును వారించుటకు ప్రభుత్వము గట్టి చర్యలు తీసుకొనలేకపోయినారు. అడపా తడపా దాడులైనచో ఎం. ఎస్. పి. స్థానిక పోలీసులు తోడ్పడెదరని ఆశింపవచ్చును. ఇప్పుడు కమ్యూనిస్టుల యుద్ధపద్ధతి గొరిల్లా యుద్ధపద్ధతిలోకి పరిణమించినది. దాడులు చేసి నగలు, ఆస్తులు దోచుకుపోవుచున్నారు. కమ్యూనిస్టు రాజ్యమును స్థాపించవలెనని, దౌర్జన్యములతో ప్రజల హడలగొట్టి సామ్యపరిపాలనను నామమాత్రావశిష్టము చేయుటకును కమ్యూనిస్టులు యత్నించుచున్నారు. అవిధముగా స్థాయిని సంపాదించి, తిమబలమును పెంపొందించుకొని ఇతర ప్రాంతములపై దాడులచేయనుంకకుచున్నారు. ఇట్టి పరిస్థితులలో కేంద్రప్రభుత్వం జోక్యంచేసుకొని శాంతి భద్రతల నెలకొల్పవలసిన తరుణమాసన్నమైనదని రాష్ట్ర కాంగ్రెసు

ప్రకాశంగారు మద్రాసు ఎసెంబ్లీలో ప్రత్యేక స్థానాన్ని కోరటం, మంత్రులపై ఆరోపణలను విచారించటానికి ఒక కమిటీని నియమించమని కోరటం—ఈ మొదలైన విషయాలనూ వచ్చిన పరిణామాలను గూర్చి చిత్తూరు సమావేశంలో ఏమైన తీర్మానం జరిగిందా అని అడగ్గా, లేదని ప్రకాశంగారు అన్నారు.

కాంగ్రెసుకార్యవర్గం రాబోయే సమావేశంలో ప్రకాశంగారి చర్యను చర్చించవచ్చును గనుక మీరు ఢిల్లీ వెళ్ళబోతున్నారా అని అడుగగా ఇప్పుడేమీ చెప్పలేనని ప్రకాశంగారు చెప్పారు.

అం. రా. కాంగ్రెసు సర్వసభ్య సమావేశం

మదరాసు, ఏప్రిల్ 3: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సర్వసభ్య సమావేశము ఏప్రిల్ 92 న జరుగుతుంది. ఎక్కడజరగేది ఇంకా నిర్ణయము కాకపోయినా బహుశః విజయవాడలోనే జరుగవచ్చును.

హైద్రాబాద్‌లో ప్రజాప్రభుత్వ స్థాపన

పక్షంరోజుల్లో ప్రకటన

హైద్రాబాద్, ఏప్రిల్ 2. సంస్థాన ప్రజానాయకులను హైద్రాబాద్ ప్రభుత్వ మంత్రులుగా నియమిస్తూ పక్షం రోజులలో ఒక ప్రకటనవెలువడ గలదని అభిజ్ఞ వర్గాలద్వారా నేడు తెలియవచ్చింది.

తెలంగాణా పర్యటననుండి హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ. కె. వెల్లోడీ ఏప్రిల్ 5న హైద్రాబాద్ తిరిగివచ్చిన తర్వాత ప్రభుత్వంలోకి ప్రజా ప్రతినిధులను తీసుకొనే సమస్య ఒక రూపాన్ని ధరించగలదని కాంగ్రెస్ వాదులు ఆశిస్తున్నారు.

ఏప్రిల్ 5 తర్వాత, సంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు బిందూగారికీ, వెల్లోడీగారికీ మధ్య యీవిషయంపై జరుగుతున్న సంప్రదింపులు తిరిగి కొనసాగగలవు.

సంస్థాన కాంగ్రెసు ప్రతినిధి ఒకరు యీ విషయంపై మాట్లాడుతూ, పరిస్థితులు చక్కబడుతూ ఆశాజనకంగా నున్నాయనీ, అడ్డంకులేమీ లేవనీ అన్నారు. ప్రభుత్వంలోకి ప్రజానాయకులను ఏ విధానంమీద తీసుకోవలెనా అన్న విషయం లేనిపోని మతులవల్ల కాకుండా పరస్పర సద్భావంతో పరిష్కారంచేసుకోవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, యీ విషయం పక్షం రోజుల్లో ఫలవంతం కాక పోవటానికి కారణలేమీ కనుపించటం లేదనీ ఆయన అన్నారు.

ప్రభుత్వంలోకి తీసుకోబడే నలుగురు లేక 6 గురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెసు నుండే తీసుకోబడతారనీ, హోం, ఆర్థిక శాఖలలో వారు దేనినైనా తీసుకోవచ్చునీ యిదివరకే తెలియ జేయబడింది.

అరబ్ రాజ్యాలు: ఈజిప్ట్ వైఖరి

కైరో, ఏప్రిలు 2: ఇజ్రేలుతో ప్రత్యేక ఒడంబడిక చేసుకున్న వారిని బహిష్కరించాలని అరబు లీగు చేసిన తీర్మానాన్ని జోర్డన్ ఆమోదించటం అభిజ్ఞవర్గాలలో ఊహాగానాలను ప్రేరేపించింది. మొదట్లీగ్ కోరికకు అంగీకరించి తర్వాత దానిసమ్మతితో పాలస్తీనా అరబుప్రాంతం అంతటినీ కబళించటానికి జోర్డన్ వేసిన యెత్తు ఇది కావచ్చునని కొందరు భావిస్తున్నారు.

మధ్యధరాతీరంలో (ప్రస్తుతం ఈజిప్టు ఆక్రమణలో ఉన్నది) ఒక రేవును-వీలైతే గాజాను-సంపాదించాలని జోర్డన్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది. పాలస్తీనాలో ప్రస్తుతం ఈజిప్టు, జోర్డన్‌ల సేనలే ఉన్నవి కనుక ఈ 2 దేశాలు మాత్రమే అరబ్ ప్రాంత భవిష్యత్తును నిర్ణయించాలని జోర్డన్ వాదిస్తున్నది. కాని ఈజిప్టు దీనికి సమ్మతించటంలేదు.

అరబ్ పాలస్తీనా భవిష్యత్తును అరబ్ రాజ్యాలన్నీ కలిసి నిర్ణయించాలనీ, అహమ్మద్ హిల్మీపాషా, అమినుల్ హుసేనీ (జెరూసలేం ముఫ్తీ) మొదలైన వాళ్లతో అరబ్ పాలస్తీనా అంతటికీ కలిపి ఒక ప్రభుత్వాన్ని స్థాపించాలనీ ఈజిప్టు వాదిస్తున్నది అమినుల్ హుసేనీ జోర్డన్ రాజు అబ్దుల్లాకు తీవ్ర ప్రతికక్షి.

అరబ్ పాలస్తీనా అంతటినీ కబళించటానికి జోర్డన్ చేసే ప్రయత్నాలను పూర్తిగా భంగపరచటానికి ఈజిప్టు సిద్ధమయినదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నారు. ఇరాక్, సిరియా, పాలస్తీనాలతో 'నిలాలసిరియా'ను స్థాపించాలని ఇరాక్ మాజీ ప్రధాని నూరిసయ్యద్ చేసినప్రయత్నాలను ఈజిప్టు ఇదివరకు ఇట్లాగే భంగపరిచింది.

జోర్డన్ రాజు అబ్దుల్లా తన ప్రయత్నాలను సాగిస్తునే ఉన్నాడు. అరబ్ పాలస్తీనా అంతటికీ 'పట్టను జోర్డన్' అని పేరుపెట్టి దాని రాజ్యాంగపరిషత్తుకు 11 వ తేదీన ఎన్నికలుజరపబోతున్నాడు.

అరబ్ రాజ్యాలను అటాంటికీ ఒడంబడికే మోస్తరు ఒప్పందంతో కలపాలని అరబ్‌లీగ్ ప్రయత్నిస్తున్నది కాని పరస్పర విశ్వాసంలేని అరబ్‌రాజ్యాలు దీనిని పదనివ్వనని అభిజ్ఞులు అనుమానిస్తున్నారు.

జోర్డన్ ప్రధాని తౌఫీక్ అబూఎల్ హుదాపాషా పదవినుంచి విరమించుకుంటున్నానని నేను ప్రకటించాను.

"మార్షల్ సహాయం తగ్గించరాదు"

అధికారవర్గానికి జార్జిమార్షల్ హెచ్చరిక

వాషింగ్టను, ఏప్రిలు 3: నేడిక్కడ మార్షలు సహాయ "జన్మదినోత్సవం" జరిగింది. 1948 ఏప్రిలు 3 న మార్షలు సహాయ చట్టం ఆమోదించబడింది. నాలుగేళ్ల సహాయంలో సగం ఆయుర్దాయం నేటితో గడిచిపోతున్నది ఈ సందర్భంలో గూర్చలు సహాయ నిర్వాహకులైన అధికారుల యెదుట ఉపన్యసించుతూ జనరలు జార్జి మార్షలు ఈ విధంగా చెప్పారు:

"నేడు మనం అతి భయంకరమైన శత్రువుతో పోరుతున్నాం. ఈ సంగతిని అనేకమంది గుర్తించడంలేదు. మార్షలు సహాయం కొనసాగించడంగురించి వితర్కించేవారు అనేక అభిప్రాయాలవల్ల అపోహలకు లోనవుతున్నట్టు తోస్తున్నది. ఇప్పుడు సాగుతున్న యుద్ధంలో మనం గెలిస్తేనే శాంతి సౌభాగ్యాలు సాధ్యమవుతవి. చరిత్రలోని ఏ యుద్ధానికీ యిది తీసిపోదు.

"మార్షలు సహాయాన్ని తగ్గించరాదు. అది కేవలం పుపశమనార్థం ఇవ్వబడరాదు. దీనిని 1952 జూను 30 తో పూర్తి చెయ్యడంకూడా అవసరమే. ఈ యుద్ధం తుదముట్టచూడాలి. మనం చేసిన పెట్టుబడి నష్టంకారాదు. యిది పెట్టుబడే — దీని ద్వారా ప్రజాస్వామ్య, జీవిత సూత్రాలను సంరక్షించాలి. నిష్కలంక జీవితంలో మానవుల స్వాతంత్ర్యాన్ని రక్షించడానికి ఇది పెట్టుబడి."

శ్రీరామనవమి ఉత్సవాలు

భద్రాచలం

దక్షిణ భారత దేశమునందు పేరు ప్రఖ్యాతులు గాంచిన భద్రాచలంలో శ్రీరామకళ్యాణము మార్చి 29 వ తేదీన జరగుట 12-గంటలకు అతి వైభవముగా జరిగినది. సుమారు 15, 20 వేల ప్రజలు వాడ వాడలనుండి వచ్చిరి. కొండపల్లి రామచంద్రరావుగారు (దేవాలయ అమీను) ప్రతి విషయమునందు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉత్సవమును అతి వైభవముగా జరిపించిరి.

బందోబస్తు విషయములో జిల్లా పోలీసు అధికారులు, ఆరోగ్యశాఖాధికారులు శ్రద్ధ వహించారు.

అప్పటికి మూడుదినములుగా వర్షము కురియుటచే వచ్చిన ప్రజానీకం చాలా యిబ్బందులకు గురి అయిరి. పురవీధులు ఎచ్చట చూచినా జలమయంగా ఉన్నవి. కాని కల్యాణసమయానికి తెరిపి ఇచ్చినది.

తెనాలి

తెనాలి లోశ్రీరామనవమి ఉత్సవములు, సీతారామ కల్యాణోత్సవములు జయప్రదంగా జరిగినవి. రెండురోజుల నుండి జల్లువానలు పడుచున్నా ఆరోజు మాత్రం తెరిపియిచ్చినది. రైల్వేస్టేషన్ నుండి చినరావూరు హనుమాన్ చౌకువరకు బందిళ్లు వేయబడెను. కాఫీహోటళ్లు వారు కేరాణా వస్త్ర వ్యాపారులు, ఇత్తడి దుకాణదారులు, వగైరా వర్తకులందరు ఉత్సవములు జరిపిరి. ప్రతినిత్యము హరికథా కాలక్షేపములు, సంగీతసభలు, జరిగినవి.

ప్రొద్దుటూరు

మొన్న 27 వ తేదీనుంచి శ్రీసమర్థ సంఘకవారు శ్రీ అగస్త్యేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో శ్రీ రామనవమి ఉత్సవాలు జరిపారు. వారి కార్యక్రమంలో జ్ఞానబోధ, గీత శ్లోకాలను చదవడం, సమారాధనలు ఉన్నాయి.

భక్తులంతా కలసి వ్యాపారస్థుల సహాయంతో వెదుళ్ల బజారులో కూడ శ్రీరామనవమి మహోత్సవాలు జరుపుతున్నారు.

హిందూపురం

ఈగాది నాటినుండి స్థానిక శ్రీ వెంకటరమణస్వామిదేవాలయమున జరుగు చుండిన శ్రీరామనవమి ఉత్సవములు మార్చి 30న పూలంగి సేవతో సమాప్తి చెందినవి. ప్రతి దినమును రామభజన రామాయణపారాయణము, సూర్యనమస్కారములు, హరికథా కాలక్షేపములు జరిగినవి. నవమినాడుజన్మోత్సవమున్ను, దశమినాడు పట్టాభిషేకోత్సవమును రాత్రి రథోత్సవము జరిగినది.

ఫ్రెంచి కమ్యూనిస్టు నాయకుని సూచన

(1 వ పేజి తరువాయి

చుల కనచేయటం, కార్మికుల, శాంత్యభిమానుల బలాన్ని చులకన చేయటం అనే పొరపాట్లును కమ్యూనిస్టులు చేయకూడదు. యుద్ధంతప్పదు అనేవాళ్లు, యుద్ధంవల్ల పెట్టుబడిదారీ విధానం కూలిపోతుంది అనేవాళ్లుకూడా పొరపాటే చేస్తున్నారు." అని తోరే హెచ్చరించాడు.

ఫ్రెంచి కమ్యూనిస్టు కార్మికులు సోషలిస్టు, కాథలిక్ కార్మికులతో సహకరించటానికి సిద్ధంగా ఉన్నారని అతడు వెల్లడించాడు.

సమావేశాన్ని సీన్ ప్రాంతప్రతినిధి గ్వియో ప్రారంభిస్తూ కమ్యూనిస్టులు ట్రూట్స్కీ పక్ష గూఢచారులమీదనూ, టిటోరక్తపువాళ్ల మీదనూ నిరంతరం పోరాటం జరపాలని హెచ్చరించాడు.

"ట్రిస్టిలోని స్లావ్ ప్రాంతంపై యుగోస్లావియా కన్ను"

ట్రీస్టీ, ఏప్రిలు 2: ట్రీస్టీయొక్క స్లావ్ ప్రాంతంలో జరగనున్న ఎన్నికలలో మార్షలు టిటో "మోసం" చేయయత్నిస్తున్నాడనీ, ఈ ప్రాంతాన్ని యుగోస్లావియాతో కలప జూస్తున్నాడనీ నేడిక్కడ ప్రదర్శనదారు లన్నారు.

కమ్యూనిస్టులు మినహా మిగిలిన రాజకీయ వర్గాల వారందరూచేరి ఆంగ్లో అమెరికను ఆక్రమిత ప్రాంతంలో సభ ఏర్పరిచారు.

టిటో పక్షంవారుతప్ప మరెవ్వరూ అభ్యర్థులుగా నిలబెట్టబడరనీ, ఈ ఎన్నికల ఆధారంతో యుగోస్లావియా ఈ ప్రాంతాన్ని కబళిస్తుందనీ ఇటాలియన్ ఉపన్యాసకులన్నారు.

ఏప్రిలు 16 వ జరగే ఎన్నికలలో పరిపాలనామండలి సభ్యులు 813 మంది ఎన్నుకోబడెనున్నారు.

బొంబైలో బల్దేవ్‌సింగ్

బొంబాయి, ఏప్రిల్ 2: భారత రక్షణశాఖా మంత్రి సర్దార్ బల్దేవ్ సింగ్ గారు ఈ నేల మధ్యాహ్నం ఢిల్లీనుంచి బొంబాయికి విమానంలోవచ్చారు. లేపుప్రొద్దున పూనాకువెళ్లి ఖడకవసన్ ధ్వనున్న సైనిక శిక్షణాలయాన్ని దర్శిస్తారు.

భారతీయ యువతీ యువకుల బాధ్యత

అన్నామలై విద్యార్థులకు మాధవ మీనన్ ఉద్బోధ

చిదంబరం, ఏప్రిల్ 3: కేంద్రమునందలి భారత జాతీయ ప్రభుత్వము అనేక సమస్యల నెదుర్కొనుచున్నది. భారతమాత పుత్ర పుత్రికారత్నములందరు కేంద్ర ప్రభుత్వము యెడల భక్తి ప్రపత్తులు కలిగియుండి దానికి తోడ్పడవలెను అని మద్రాసుప్రభుత్వ విద్యాశాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ గారు అన్నామలై విశ్వవిద్యాలయ విద్యార్థుల నుద్బోధించిరి. మద్రాసు రాష్ట్రమునకు వేలకొలది ఉపాధ్యాయులు, వధువలకొలది వైద్యులు అనేక ఇంజనీర్లు కావలసి యున్నదని ఆయన చెప్పెను. అన్నామలై విశ్వవిద్యాలయమును భారత దేశములో ప్రథమ గణ్యమగు విద్యా పీఠముగా చేయుటకు విద్యార్థులు తీవ్రముగా కృషిచేయవలెనని మంత్రి ఉద్బోధించెను. విద్య పూర్తియగువరకు విద్యార్థులు అదుపులో నుండుటవరమనెను.

సంస్కృత భాషను పోషించవలెను

మంత్రి సంస్కృత విద్యా విశారదుని సభవారి వినతిపత్రమునకు సమాధాన మొసంగుచు సంస్కృతము వంటి మహత్తరమైన భాష, ప్రాచీనభాష, అనర్ఘములైన సారస్వతరత్నపుంజములతో నిండియున్న భాష ప్రస్తుత సమయమున తగిన ఆదరణ బడయకుండుట సంతాపకరమనిరి. సంస్కృతభాషను పోషించవలసిన ఆవశ్యకతను ఆయన స్పష్టము చేసెను. సంస్కృతమునకు ఈ దేశములో గొప్పభవిష్యత్తు కలదని ఆయన చెప్పుచు ఈ భాష యెంత సమృద్ధమైనదో, ఎంత ఉపయోగకరమైనదో ఈ సభవారు ప్రజలకు తెలియజేసి దానిని పోషించవలెననిరి. కంబర్, వాల్మీకిరామాయణముల పఠనము వల్ల ఈనాటి సమస్యలకేకము పరిష్కారమగునని మంత్రి చెప్పెను.

ఢిల్లీ బస్సు సర్వీస్ యాజమాన్య సంస్థ

న్యూఢిల్లీ, ఏప్రిలు 2: ఢిల్లీ బస్సు సర్వీసు యాజమాన్యాన్ని ప్రభుత్వము ఈనెల చట్టబద్ధమైన ఒక స్వతంత్ర సంస్థ చేతికి అప్పగించింది. బస్సు సర్వీసు ప్రభుత్వందే అయినా దాని నిర్వహణమాత్రం ఈ సంస్థ చేతిమీదుగా జరుగుతుంది. భారతీయ రవాణా రైల్వేశాఖమంత్రి గోపాల స్వామిఅయ్యంగారు ఈ సందర్భంలో ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రయాణీకుల పట్ల యాజమాన్య సంస్థ సానుభూతితో ప్రవర్తించగలదని ఆశిస్తున్నారనీ, రవాణా సర్వీసు ఉద్యోగులు తమ విధ్యుక్తాన్ని సక్రమంగా నిర్వర్తించాలనీ, అన్నాడు. యాజమాన్య సంస్థకు ఢిల్లీ ఛీఫ్ కమిషనరు అధ్యక్షుడు; 6 గురు సభ్యులలోను 3 గురు అధికారులు 3 గురు అనధికారులు.

బస్సురేట్లు తగ్గించటం, ఎక్కువ బస్సులు వేయటం, బస్సులు ఆగేచోట్ల షెడ్లు కట్టడం ఈ మొదలగువన్నీ సాధ్యమైనంత త్వరగా చేయటానికి ప్రయత్నిస్తామని అధ్యక్షుడు అన్నాడు.

సోమాలీలాండుపై ఇటలీపాలనప్రారంభం

మొగాదిషూ (సోమాలీలాండు), ఏప్రిలు 1: నేటినుండి ఇటాలియను సోమాలీలాండు పరిపాలన ఐక్యరాజ్య ధర్మకర్తృత్వం కింద ఇటలీపరం చేయబడింది.

ఈ సందర్భంలో బ్రిటిషువారి జెండా దించబడి దానిస్థానే ఇటలీవారి జెండా యెత్తబడింది. ఈ ఉత్సవాన్ని అనేకవేల మంది దర్శించారు.

ప్రభుత్వ భవనం బాల్కనీపై బ్రిటిషు ఇటాలియను అధికారులు నిలబడ్డారు. ఈ ఉత్సవం సంగ్రహంగా అవిఘ్నంగా జరిగిన అనంతరం బ్రిటిషు సైనికాధికారులు విమానం యెక్కి సైరోబీకి వెళ్ళిపోయినారు.

ఈ ప్రాంతం యుద్ధారంభంలో బ్రిటిష్ వారి అధీనం కిందికి వచ్చి 10 వర్షాలాటు వారి పరిపాలనకింద ఉండినది.

పరారీలోవున్న బందిపోటు దొంగ హతం

గ్వాలియర్, ఏప్రిల్ 2: మన్‌సింగ్ బందిపోటు మురాకు చెందిన బిరాకా చీనా వెంటాడి మధ్య భారత పోలీసులు మార్చి 31 వ తేదీ రాత్రి భిండ్ వద్ద కాల్చిచంపారు. ఒక ఏడాదినుంచి ఇతడు పోలీసులను తప్పించుకొని తిరుగుతున్నాడు.

ధాన్యసేకరణ తుచుకు గుత్త కివ్వాలట

కృష్ణాజిల్లా మిల్లర్ల సంఘం కోరిక

కోరులేని సమావేశాల గురించి ప్రభుత్వ తాఖీదు.

విజయవాడ, ఏప్రిల్ 1: ప్రతి జిల్లాలోనూ, జిల్లా ఉన్నతాధికారి అధ్యక్షతనున్న అధికార అనధికారసభ్యులతో ఆహార సంఘములు, నీటివసతి సలహాసంఘములు ఏర్పాటుచేసి వున్నారు. కాని ఈ మధ్య చిత్తూరు జిల్లాలో ఆహార సంఘ సమావేశమునకు అనధికార సభ్యులు సరిగా సకాలములో రావందున, అంగుచేయబడిన తీర్మానములను ప్రభుత్వము రద్దు చేశారు. అంతేగాక, 'కోరం' లేనిదే సమావేశములను జరుపరాదని ప్రభుత్వము జిల్లా అధికారులకు తాఖీదులను పంపినట్లు కూడా తెలియుచున్నది. ఈ మధ్య నరసరావుపేటలో ఇట్రిగేషనల్ సభకు కూడా అనధికారసభ్యులు సకాలములో రాలేదనీ పైగా 'కోరం' గూడా లేకపోయెననీ తెలిసింది. మొన్న మధ్యాహ్నము ఇక్కడ జరిగిన కృష్ణా జిల్లా ఆహారసంఘ సమావేశమునకు కూడా రావలసినంతమంది అనధికారసభ్యులు రాలేదు. పైగా వీరు ఒకరి తర్వాత ఒకరు ఒక గంటన్నరవరకూ వచ్చుచునే వున్నారట. అందువలన జిల్లా కలెక్టర్ ఖోంబీగారు సమావేశమును మాని వేయుచున్నామని ప్రకటించారు.

ఇదే సమావేశములో మిల్లర్ల సంఘపు కార్యదర్శి యం. వి. రత్నం, ధాన్య సేకరణను తమ సంఘమే గుత్తగా నిర్వహించుటకు అనుమతికావలెనని కోరారు. దీనికి అధికారులు,అనధికారులు పెక్కురు వ్యతిరేకత చూపారు. కాని కోరం లేనందువలన కలెక్టర్‌గారు సమావేశమును వాయిదా వేసినారు.

మిల్లర్ల సంఘమువారు, తమను బందరులో కలసికొనవలసినదిగా కలెక్టర్‌గారు కోరారు. (సూ. వి)

మద్రాసులో 'కాన్సర్' ఆసుపత్రి నిర్మాణం

మహిళామండలి కృషి

మద్రాసు, ఏప్రిల్ 3: "మద్రాసులో, లీదప్రజలు నివసిస్తూవుండే ప్రాంతంలో ఒక కాన్సర్ హాస్పిటల్ నిర్మాణం చెయ్యటానికి ప్రయత్నించుతున్నాం. ఇందుకు అవసరమైన జాగాను ప్రభుత్వం మంజూరుచేసినవెంటనే నిర్మాణం ప్రారంభించుతాం" అని అఖిలభారత మహిళా మండలి మద్రాసుశాఖ కార్యదర్శి శ్రీమతి సి. విశ్వనాథ్‌గారు తెలియజేస్తున్నారు.

'ఈ హాస్పిటల్లో పరిశోధనాశాఖను నిర్మించటానికి శ్రీమతి కమలా రంగా వారిగారు వాగ్దానం చేశారు.'

ఈ సంస్థకోసం మేయరు యిప్పటికి ఒక సంవత్సరంనుంచీ విరాళాలు పోగు చేస్తున్నాం. నగరంలోని చాలామంది పెద్దలు చాలా ఉదారంగా విరాళాలిచ్చారు. మద్రాసురాష్ట్ర 'ప్రజాక్షేమ నిధినుంచి 50,000 రూపాయలు మంజూరు చేశారు. కార్పొరేషన్‌వారు 50,000 రూపాయలు వాగ్దానం చేశారు.'

'కాన్సర్ నివారణనిధికి శ్రీ భావనగర్ మహారాణీగారు అధ్యక్షురాలు. ఆమె 2 వేల రూపాయలిచ్చారు. రాష్ట్రంలోని దేవస్థానాలకూ, జిల్లా బోర్డులకూ విజ్ఞప్తిచేశాం. చాలా సహాయం లభించింది. గాంధీ జాతీయనిధినుంచి 10 లక్షల రూపాయలిప్పించవలసిందిగా విజ్ఞప్తి చేశాం; రాజేంద్రప్రసాద్ గారు మద్రాసు వచ్చినప్పుడు ఈ విషయాన్ని చాలా సానుభూతితో విచారించుతామని వాగ్దానం చేశారు.

మాజీ గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారు 2 వేలు, హిందూ పత్రికాధిపతులు కె. శ్రీనివాసన్‌గారు 5 వేలు, జమినీస్టూడియో యజమానులు వాసన్‌గారు 5 వేలు, ఇలా పెద్దలంతా చాలామంది నిరాశ మిచ్చారు.

భారత వైజ్ఞానిక పరిశోధనా మండలి

సాలుసరి వ్యయం: నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: పార్లమెంటులో కె. సిద్ధ్వాగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఇట్లా చెప్పారు: —"భారతీయ వైజ్ఞానిక పారిశ్రామిక పరిశోధనా మండలికి 1949-50 లో కట్టడాల నిర్మాణంకింద 60 లక్షల పెట్టుబడి గ్రాంటు, సంస్థ నిర్వహణ వ్యయంకింద 47.54 లక్షలు మంజూరు చేయబడింది. 1950-51 కి 75 లక్షల పెట్టుబడి గ్రాంటు, 65 లక్షల నిర్వహణ గ్రాంటు ఇవ్వబడింది. ఈ సంస్థ పర్యవేక్షణకింద 11 పరిశోధనాలయాలు నడుస్తున్నవి."

సౌతవల్లూరు జమీందారుపై రాజ్యశ్రీ మనోవర్తి దావా

వాదివృత్తి, సంబంధాలగురించి మరి నలుగురు ప్రతివాది సాక్షులకథనం

ఏలూరు, ఏప్రిల్ 2: సౌతవల్లూరు జమీందారురాజా, భావ్యకార్ల రావు నాయుడుగారిపై, తన మైనరు కుమార్తె తరపున రాజ్యశ్రీ దాఖలుచేసిన మనోవర్తి కేసు స్థానిక సబుడివిజనలు మేజస్ట్రేటు కోర్టులో నిన్న తిరిగి విచారణకు వచ్చింది. నలుగురు సాక్షులను విచారించారు. మొదటిసాక్షీ, బందరు వాస్తవ్యుడు పి. ఎస్. ఆర్. ఆంజనేయులుగారి రిట్లు చెప్పారు: 'నేను హోమియోపతీ వైద్యుణ్ణి. కొచ్చర్లకోట సత్యనారాయణగారి నెరుగుదును. వారూ నేనూ స్నేహితులము. రాజ్యశ్రీని కూడా ఎరుగుదును. సత్యనారాయణగారు ఆమెను కొన్ని సంవత్సరములుగా ఉంచుకొనివున్నారు. సత్యనారాయణగారు నా స్నేహితులు గనుక వారితోకలసి నేనామె యింటికి తరుచు వెళ్లుచుండేవాడిని. సత్యనారాయణగారామెను ఉంచుకున్నా కూడా, ఆమె తన సానివృత్తి యథాప్రకారంసాగిస్తూ ఉండేది. సత్యనారాయణగారు ఒక్కొక్కప్పుడు రాత్రిళ్లు మా యింటికివచ్చి పరుండేవారు.

నా స్వగ్రామం పెదపరిపాడు. బందరు వచ్చి 7 ఏండ్లయింది. నేనూ ఒక పర్యాయం నాటకంలో వేషం వేశాను. ఏలూరులో ఆంధ్రనాటక కళాపరిషత్తు జరిగినపుడు, ముట్నూరి కృష్ణరాయ నాట్యమండలివారితోకలిసి వేషంవేశాను. ఆమండలి స్థాపకులు తాడేపల్లి కృష్ణమూర్తిగారు. ఈ కేసులో రెస్పాండెంటుతరపు మరో సాక్షి పాలావఝుల నరసింహమూర్తిగారూ ఆ నాటకంలో పాత్రధారించారు. నేనా మండలిలో శాశ్వత సభ్యుణ్ణికాను. ఆపర్యాయానికి అడిగితే వేషంవేశాను. తాడేపల్లి కృష్ణమూర్తిగారు, పాలావఝుల నరసింహమూర్తిగారూ, నేనూ స్నేహితులముకాము. వారితో నాకున్నదిముఖపరిచయం మాత్రమే. సత్యనారాయణగారితో 1943 నుండీ స్నేహం ఉంది. రాజ్యశ్రీ ఎప్పుడూ అతనితో కలిసిఉండేది. నా స్నేహితుని ఉంపుడుకత్తెను చూద్దామని అతనితో వారింటికి వెళ్ళేవాడిని. నా కామెతో ఎపుడూ సంబంధంలేదు. ఉంపుడుకత్తెలు గల్గిన స్నేహితులు నాకింకెవ్వరూ లేరు. సత్యనారాయణగారు నాకుగాని, నేను వారికిగాని ఎప్పుడూ ఉత్తరాలు వ్రాయలేదు. మేమిద్దరమూ స్నేహితులమని చెప్పుకుచేందుకు వ్రాతమూలకమైన ఆధారమేమీలేదు.

సాధారణంగా సాయంత్రంపూటవెళ్ళేవాళ్ళం. రాజ్యశ్రీ సత్యనారాయణల కాను సంబంధం నేను స్వయంగా చూడలేదు నన్ను సాక్ష్యమివ్వవలసిందిగా కృష్ణారావు నాయుడుగారు కోరారు. నేను డబ్బుతీసికొని సాక్ష్యమునకు వచ్చినానన్నడం అసత్యం.

తరువాత సాక్షి తాడేపల్లి కృష్ణమూర్తిగారిలా సాక్ష్యం చెప్పారు. నేను బందరుకాపురస్తుడను. రాజ్యశ్రీని కొచ్చర్లకోట సత్యనారాయణగారినీ ఎరుగుదును. సత్యనారాయణగారు ఆమెను 4 సంవత్సరముల నుండీ ఉంచుకున్నారు. వారిద్దరూ నాటకాలలో పాత్రలు ధరిస్తూంటారు. నేనూ నాటకాలలో వేషాలు వేస్తుంటాను. కొన్ని నాటకాలు రచించాను. సత్యనారాయణగారు నా స్నేహితుడు రాజ్యశ్రీ ఏలూరులో ఉండగా రెండుసార్లు వచ్చాను. మొదటిసారి ఫిబ్రవరి 48 లోనూ, రెండవసారి జనవరి 49 లోనూ వచ్చాను.

క్రాసుపరీక్షలో సాక్షి ఇలా చెప్పాడు. నేను ముట్నూరి కృష్ణరాయ నాట్యమండలి. తాడేపల్లి అనే నాట్యమండలి స్థాపించాను. పాలావఝుల నరసింహమూర్తి అందులో సభ్యుడుకాడు. పరిషత్తుకు అవసరంవచ్చి అడిగితే పాత్ర ధరించారు. పి. ఎస్.ఆర్. ఆంజనేయులు గారుకూడా మా నాట్యమండలిలో సభ్యులుకారు. పరిషత్తు నాటకంలో సం అడిగితే వేషం వేశారు. కొచ్చర్లకోట సత్యనారాయణగారిని 5 సంవత్సరములనుండీ ఎరుగుదును. మొదట్లో నాటకములద్వారా పరిచయం కల్గింది.

తరువాత వారు బందరులో రాజ్యశ్రీ యింటికిరావడం, అక్కడ ఉండడం, అక్కడనే నేను వెదురుపూండిపోవడంవల్ల పరిచయం కలిగింది. ఏలూరు వచ్చిన రెండుపర్యాయములూ వారిని రాజ్యశ్రీ యింట్లో చూశాను. వారా రాత్రులు అక్కడ ఉండలేదు. నేనురాగానే నవ్వుతూ అక్కడనుండి వెళ్ళిపోయే వాడు. మావంటివాళ్ళు అప్పుడపుడు వస్తుండేవారే గాని, వారు ఎల్లపుడూ అక్కడే ఉండడంవల్ల, వారామెను ఉంచుకున్నారని తెలుసుకున్నాను. బందరులో చాలాసార్లు, ఏలూరులో రెండుసార్లు, నేనామెతో గడిపాను. వారియింట్లో పరిస్థితులనుబట్టి కూడా సత్యనారాయణగారు ఆమెను ఉంచుకున్నట్లు తెలుసుకున్నాను, నేనామె ననుభవించే నిమిత్తమే ఏలూరు రాలేదు. మొదటిసారి మా పినతండ్రిగారింట్లో సత్యనారాయణ వ్రతం జరిగినందువల్లనూ, రెండవసారి పరిషత్తులో నాటకం వేయడంకోసం ఏలూరువచ్చాను. రాజ్యశ్రీని నేను 5 సంవత్సరాలనుంచీ ఎరుగుదును. మొదట నాటకాలద్వారా ఆమె పరిచయం ప్రారంభమైనది. నన్ను రాజాగారి మేనేజరు కృష్ణరావు నాయుడుగారు సాక్ష్యం ఇవ్వవలసిందిగా కోరారు. నాకు రాజ్యశ్రీతో సంబంధమున్నదని వీరితో నేను చెప్పలేదు. ఇది ఉన్నట్లు మా నాటక సమాజంలో చాలా మందికి తెలుసు. వారికెలా తెలిసిందో నేను చెప్పలేను. యథార్థం చెప్పదామని వచ్చాను గాని, డబ్బు తీసికొని సాక్ష్యం యిచ్చేందుకు వచ్చానన్నడం అసత్యం.

తరువాత సాక్షి హరిశేషభూషణంగారి క్రింది సంగతులు చెప్పారు. నాది బందరు. రాజ్యశ్రీని ఎరుగుదును. మాయిల్లు ఆ వీధిలోనే ఆమెయింటికి 100 గజాల దూరంలోఉన్నది. ఆవిడ సానివృత్తిలోవుంది. కొ. సత్యనారాయణగారామెను ఉంచుకున్నారు.

క్రాసు పరీక్షలో ఆయన ఇల్లా అన్నాడు: నేను ప్రస్తుతం గొడుగుపేటలో ఉంటున్నాను. నాది కాఫీ హోటలు వ్యాపారం. 1946 నుండీ సంవత్సరాన్నరక్రిందటివరకు నాకు రాజ్యశ్రీతో సంబంధం ఉండేది. ఆమె బందరులో ఉన్నన్నాళ్లు ఆమెయింటికి వెళ్లుతూ వుండేవాడను తరువాత లేదు. మాకు రెండు హోటళ్లు ఉన్నాయి. మాది జాయంటు కుటుంబంగా నే ఉండి వ్యాపారం చేస్తున్నాం. నల్లురన్నదమ్ములంఉన్నాం. కొచ్చర్లకోట సత్యనారాయణగారిని ఎరుగుదును. రాజ్యశ్రీ యింటి వివరాలు చెప్పగలను. సత్యనారాయణగారు ఆమెయింట్లో ఉండడంవల్ల పలానా అని తెలుసునుగాని, స్వయంగా వారిని ఎరుగను. ఎన్నడూ వారితో మాట్లాడలేదు. నేను జాస్తీగా వ్యభిచారం చేస్తుంటాను. సాక్ష్యంచెప్పేందుకు నాకింతవరకూ ఏమీ యివ్వలేదు. భత్యాలుకూడా యివ్వలేదు.

తర్వాత హోటే వీరభద్రరావుగారు తమ సాక్ష్యంలో ఈ క్రింది విషయాలు తెలిపారు. నేను బందరు కాపురస్తుణ్ణి. నేను మానవశరీరావయవముల నమూనాలను తయారుచేస్తాను. ఆంధ్ర ప్లాస్టర్ వర్క్స్ అనే కంపెనీకి యజమానిని 1947 అగస్టు 15 నుండే నేను ప్రత్యేకంగా వ్యాపారం ప్రారంభించాను. అంతకుపూర్వం ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీలో మానవశరీరపు నమూనాలను తయారుచేసే శాఖలో పని చేసే వాణ్ణి. రాజ్యశ్రీని, కొ. సత్యనారాయణగారినీ ఎరుగుదును. సత్యనారాయణగారు, తనది రాజ్యశ్రీది, ప్లాస్టరు ప్రతిమలు తయారుచేయవలసినదని నాకు ఆర్డరు యిచ్చారు. అందునిమిత్తం తను ఫొటోలు యిచ్చేందుకు వారి యింటికి తీసికొని వెళ్ళారు.

ఆర్డరు రాజ్యశ్రీ యింటివద్దనే యిచ్చారు. తరువాత, ప్రతిమలు తయారుచేసే నిమిత్తం అవసరం కలిగినందున వారి వెనుక రూపు, ప్రక్కరూపు కొలతలు తీసికోనేందుకు వారింటికి చాలా పర్యాయములు వెళ్లాను.

క్రాసు పరీక్షలో సాక్షి యిలా చెప్పారు: ఈ ఆర్డరు 1947 లో ఇచ్చారు. ప్రతిమలు తయారుచేసి యిచ్చాను. యీ ఆర్డరు నేను ప్రత్యేకంగా కంపెనీ పెట్టేందుకు 2, 3 నెలల ముందు యిచ్చారు. తయారు చేసేందుకు రూ. 175/-లు యిచ్చారు. వారు నాకు ఆర్డరిచ్చినట్లుగాని, నేను ప్రతిమలు తయారు చేసినట్లుగాని, వారు నాకు పైకం యిచ్చినట్లుగాని నా నోటిమాట తప్ప వేరే ఆధారంలేదు. ఇవి తయారు చేసేప్పుడు ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీలో పనిచేస్తూండేవాణ్ణి. ఈలా ప్రైవేటుగా పనిచేయడానికి వారి అనుమతిలేదు. వారి ఆటంకమూ లేదు. అనుమతికోసం నేను దరఖాస్తు చేసికోలేదు. నేను డబ్బుతీసికొని సాక్ష్యం చెప్పినమాట సత్యంకాదు.

తర్వాత, విచారణ ఏప్రిలు 12 వ తేదీకి వాయిదాపడింది. (స్వ. వి.)

శాస్త్రవిజ్ఞానశాఖ డైరెక్టర్ ఇంగ్లండు ప్రయాణ సమస్య

పార్లమెంటులో నెహ్రూ కామత్ ఘర్షణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: శాస్త్రజ్ఞాన పారిశ్రామిక పరిశోధనాశాఖ డైరెక్టర్‌ను ఇంగ్లండు పంపిన విషయాన్ని పురస్కరించుకుని కామత్‌గారు ప్రధాని నెహ్రూను ఒక ప్రశ్న అడిగిన సందర్భంలో ఇద్దరికీ తీవ్రమైన సంఘర్షణ జరిగింది.

ప్రధాని సమాధానం చెబుతూ: 'ఇది చాలా తొందరపని అయివుండటంచేత, ఒబుళా యీ విషయాన్ని ఆర్థిక స్థాయీ సంఘం ముందు వుంచివుండరు', అని తెలియజేశారు.

కామత్: ఆ తొందరేమిటో నేను తెలుసుకోగోరుతున్నాను.

నెహ్రూ: (గొంతు పెద్దజేసి) తనకు యేమీ తెలియని ఈవిషయాన్ని పట్టుకుని గౌరవనీయుడు ఇంత సాగదీయటం చూస్తే నాకు విచిత్రంగా వుంది.

కామత్: మీరు మాట్లాడిన వాక్యాన్ని చాలా గర్హించుతున్నాను. సమాధానం ఇచ్చితీరాలని కోరుతున్నాను. నాకు ఒక మంత్రివర్గ కార్యక్రమాన్ని వప్పగించేశారు. తక్షణం ఒక పెద్దమనిషి ఇంగ్లండ్ వెళ్ళవలసిన అవసరమున్నదని నాకు తోచింది. తొందరేమిటంటే ఎలా సమాధానం చెప్పటం? అణుశక్తి పరిశోధన అవసరాన్నిగురించి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పాలంటే ఏమి చెప్పాలి? —ఇలాంటిది అసంభవం. ఆర్థికస్థాయీ సంఘం అనుమతి తీసుకోకుండా యెవర్నీ విదేశాలకు పంపరాదంటే ప్రభుత్వ వ్యవహారాలు ఎక్కడివక్కడ నిలిచిపోతై.

బిడ్డల విద్యగూర్చి అ. భా. సభ్య సరళాదేవిబాయి కేరభాయిగారు బెంగుళూరులో ఏప్రిలు 8 తేదీ ప్రారంభించెదరని డా॥ వి. ఎన్. శర్మగారు తెల్పుచున్నారు.

కమ్యూనిస్టు స్వతంత్ర దేశాలకు తోడ్పాటు

ట్రూమన్ హెచ్చరిక

కీవస్టు (ఫ్లోరిడా) ఏప్రిలు 2: "స్వతంత్ర దేశాలు కమ్యూనిస్టుల నిద్రోహ, దురాక్రమణ ప్రయత్నాలను ప్రతిఘటించ కలగాలంటే అమెరికాతో అవి జరిపే ఎగుమతి దిగుమతుల తేడాతగ్గేట్లుగా మనం చేయటం అవసరం" అని ప్రెసిడెంట్ ట్రూమన్ నేటి రాత్రి హెచ్చరించాడు.

ప్రస్తుతం అటువంటి దేశాలకు అమెరికా ఏడాదికి 400 కోట్ల డాలర్ల గ్రాంటును ఇచ్చి కృతిమంగా ఎగుమతి దిగుమతుల తేడాను వాటికి అనుకూలంగా చూపిస్తున్నది దీనిని నిజంగానే అనుకూలంగా మార్చటానికి తగిన మార్గాలను చూడమని వైస్యశాఖ కార్యదర్శి గార్డనర్‌కి ట్రూమన్ ఉత్తరువు లిచ్చాడు.

పార్లమెంటు బడ్జెట్ సమావేశం పొడిగింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3: భారత రిపబ్లిక్ పార్లమెంటు బడ్జెట్ సమావేశాన్ని మరొక వారంరోజులపాటు పొడిగించారు. ఈనెల 12-వ సమాప్తం కావలసిన సమావేశం 19-వ తేదీనిగాని ముగియదు. ఇది తాత్కాలిక నిర్ణయమే.

కావలెను

ఈ క్రింది ప్రదేశములలో మా ఆంధ్ర దైనిక పత్రిక వార భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యాయ వెండర్లు కావలెను.

1. రామచంద్రాపురము (Ramachandrapuram) (తూర్పుగోదావరిజిల్లా)
2. కోలారు (Kolar) (మైసూరుస్టేటు)
3. కందుకూరు (Kandukur) (నెల్లూరు జిల్లా)
4. పామిడి (Pamidi) అనంతపురంజిల్లా

వివరములకు:

మేనేజరు,

ఆంధ్ర పత్రిక. జి. టి. మద్రాసు.

KX-221-TG

కాస్సెల్స్

పేటెంటెడ్

పంకాలు

కొండే శ్రేష్ఠరకం కొన్నట్లే

కాస్సెల్స్ రకాలలో కాస్సెల్స్, ఆనంద్ & లక్కీ—ఏ. సి. మరియు ఆజాచ్—డీ. సి మోడల్సు కలవు.

డైరెక్టరేట్ జనరల్, ఇండస్ట్రీస్ & సప్లైస్ వారు ఆమోదించినవి. బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్లకు అనుగుణంగా తయారైనవి. 2 ఏళ్లు పూచీకలవి.

మూచ్ వెల్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్. మేనేజింగ్ ఏజెంట్లు: కాస్సెల్స్ లిమిటెడ్, సర్జీమండీ, ఢిల్లీ.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ సెల్లింగ్ ఏజంట్సు.

మెసర్సు మురుగప్ప ఎజెన్సీస్ లిమిటెడ్, 106, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.
ఫోన్: 2941, గ్రామ్: "EMAGENCYS"
డిస్ట్రిబ్యూటర్లు ఆంధ్ర ఏరియాకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు లలితా ప్రసాద్ అండ్ కంపెనీ, విజయవాడ.
మద్రాసు స్టాకిస్టులు:
మెసర్సు ఎం. టి. రాజెన్ అండ్ కో, 195, నేతాజి సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు ఫోన్. 2175.
తిరుచునాపల్లి, కోయంబత్తూరు జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్సు చెయిన్సు లిమిటెడ్, నం 85, చైనాబజార్ రోడ్డు, తెప్పకుళం రోడ్డు, తిరుచినాపల్లి.

స్థాపన 1906

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ, లిమిటెడ్

కీ॥ శే॥ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ., వారివల్ల స్థాపించినది.

హెడ్ ఆఫీసు. 1 లాల్‌బజారు, బొంబాయి బిల్డింగ్స్, కలకత్తా.

బెజవాడ ఆఫీసు: బి సెంటురోడు, బెజవాడ. మద్రాసుఆఫీసు: 334 తంబు

రాష్ట్రాలలో ధాన్యం "లెవీ" పద్ధతులు

శ్రీ సి. పి. కే. మీనన్ సంతృప్తి

షోలాపూర్, ఏప్రిల్ 2: భారతప్రభుత్వమువారు నియమించిన ఆహారధాన్యముల కమిటీ సభ్యులిద్దరు వివిధ రాష్ట్రములలో పర్యటించుచు నేడిచ్చటికి వచ్చిరి. ఈ నగరమునకు వచ్చు త్రోవలో వారు సరుడ్వాడీయందలి ప్రభుత్వ గిడ్డంగులను సరుడ్వాడీ మోహోలుల యందలి 'లెవీ' దిన ప్రదర్శనములను వీక్షించిరి.

తాము చూచిన వివిధ రాష్ట్రములలో ననుసరింప బడుచున్న లెవీ పద్ధతులు సంతృప్తికరముగా సాగుచున్నవని సంఘ సభ్యులలో నొక్కరగు శ్రీ సి. పి. కె. మీనన్‌గారు చెప్పిరి. వివిధ రాష్ట్రములలో అవలంబింపబడుచున్న లెవీ పద్ధతులను, సంపకపు పద్ధతులను తాము పరిశీలించి అవసరమైనయెడల తాము అభివృద్ధి మార్గములు సూచించెదరని మీనన్‌గారనిరి. సంఘమువారు యిదివరకే రాష్ట్ర ప్రాంతములను సర్వించి ఆహారధాన్యముల నేకరణ, సంపకములను అభివృద్ధిచేయు మార్గములు సూచించిరని ఆయన చెప్పెను. తమ సలహాల వివరములను మాత్రము ఆయన వెల్లడించ నిరాకరించెను. మీనన్‌గారికిని, వారితోడి సభ్యులను మంఘెతాగారికిని షోలాపూరు కలెక్టరు ప్రభుత్వ గిడ్డంగులను రేషనింగ్ డిపోలను చూపిరి. నేటి రాత్రి వారు పూనాకు బయలుదేరి వెళ్లుచున్నారు. అక్కడినుండి బొంబాయి వెళ్లెదరు.

కమిటీ అధ్యక్షుడు, ఇతర సభ్యులు వారిని బొంబాయిలో కలిసికొని అచ్చట రెండు మూడు రోజులుండి ఏప్రిల్ 6 తేదీ నాడు నాగపురమునకు వెళ్ళెదరు.

ధాన్యసేకరణకు బహుమానములు

కార్వార్, ఏప్రిల్ 1: 1948-49 సం॥ లో అన్ని జిల్లాలకంటె యెక్కువ ధాన్యము సేకరించినందుకుగాను బొంబాయి ప్రభుత్వమువారు కార్వార్ జిల్లాకు 15 వేల రూపాయిల ప్రత్యేక బహుమాన మొసంగిరి. వర్తమాన సంవత్సరములో అతి హెచ్చుగా ధాన్యమును సేకరించిన 6 జిల్లాలకు జిల్లా ఒక్కంటికి 25 వేల రూపాయిల బహుమానమొసంగబడునని ప్రభుత్వము వారు ప్రకటించిరి. ఇదికాక నవిగ జిల్లాలలో ఎక్కువ ధాన్యము సేకరించు 5 గ్రామములకు అని సేకరించు ధాన్యమునుబట్టి మూడు బహుమానము లొసంగబడునని ప్రకటించిరి. మొదటి బహుమానము 10 వేల రూపాయలు, తక్కిన రెండు బహుమానములు 5 వేల రూపాయిలని.

కొల్లేరుప్రాంతానికి సరఫరా చేసిన వరిత్తనాలు

విజయవాడ, ఏప్రియల్ 1: కొల్లేరు ప్రాంతములలో, వ్యవసాయ శాఖవారు సరఫరాచేసిన వరిత్తనములు పనికిరాకుండెగా పోయినవని శాసనసభ్యులు కొందరుచేసిన ఆరోపణ సరికాదని, కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖాధికారి కృష్ణారెడ్డిగారు తెల్పుచున్నారు. నారుమళ్ళను సరిగా పెంపక ము చేయకపోవుటవలన, కలగా వ్యాప్తిగాలంగా సరియైన శ్రద్ధ చూపకపోవుటవలన, నీటిపస్థైకి కొన్ని చోటులందు, పంటలు నష్టమైనవేగాని, విత్తుల లోపమువలన కాదని వీరు తెల్పిరి.

"అజంతా" మాసపత్రిక

విజయవాడ నుండి 'అజంతా' అను సాంస్కృతిక మాసపత్రికను, 'వారెడ్' అను వాణిజ్య పారిశ్రామిక వారపత్రికను ఆంగ్లములో నడపుటకు శ్రీ డబ్ల్యు. ఆర్. కె. రావు, జిల్లా మేజస్ట్రేట్ అనుమతి పొందిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్రవైద్య మహాసభ

విజయవాడ, ఏప్రిల్ 1: పదహారవ ఆంధ్ర రాష్ట్ర వైద్య మహాసభ డా॥ బి. తిరుమలరావుగారి అధ్యక్షతన కిందట ఏప్రిల్ 7,8 తేదీలలో గాంధీజీ మ్యునిసిపల్ హైస్కూలులో జరుగును. డా॥ ఇ. సోమశేఖర్ ప్రారంభోపన్యాసము నిత్తురు. వైజ్ఞానిక సభకు లెఫ్టినెంట్ కర్నల్ యం. వి. రమణరావు అధ్యక్షత వహించెదరు. తీర్మానములను పంపువారు డా॥ కె. విశ్వనాథరావు (విశాఖపట్నం)కు తెలియజేయవలెనని, వైజ్ఞానిక రచనలను సభలో చదువువారు, ఆకాంక్షితములను డా॥ యన్. లక్ష్మీకాంతశాస్త్రి (విజయవాడ)కు పంపవలెనని, మహాసభ ఆహ్వానసంఘ కార్యదర్శి డా॥ బి. వి. రంగారావు తెలియజేయుచున్నారు. (స్వ. వి.)

గ్రంథాలయభవనానికి శంకుస్థాపన

పశ్చిమగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులు మాగంటి సీతారామదాసుగారు గత్రి 30న అడవికొలను గ్రామంలో గ్రంథాలయభవనమునకు శంకుస్థాపన చేసిరి. (స్వ. వి)



త్రోవగుంట ఐ. యల్. టి. డి. లేబరు యూనియన్ ప్రథమవార్షికోత్సవసంగర్భంలో తీయబడిన ఫోటో.

"వ్యవసాయ, పశు ప్రదర్శనములు రైతాంగానికి ఉపయోగకరములు"

చిత్తూరులో ఏర్పాటైన ప్రదర్శనం ప్రారంభిస్తూ రంగా, భక్తవత్సలం, ప్రకాశంగార్ల ప్రసంగాలు

చిత్తూరు, ఏప్రిల్ 1: నేటి సాయంత్రం ఇక్కడ ఈ జిల్లా కిసాన్ కాంగ్రెసు ఏర్పాటు చేసిన వ్యవసాయ పశు ప్రదర్శన ప్రారంభోత్సవము టంగుటూరి ప్రకాశం పంతులు గారి అధ్యక్షతను జరిగింది.

పంతులుగారు ప్రదర్శన నిర్వాహకులను అభినందిస్తూ ఇటువంటి ప్రదర్శనలు అచ్చటచ్చట జరిపి, నవీన, వ్యవసాయ పరికరములతో బంజరులు అన్నీ సాగుబడిలోనికి తెచ్చుటకు యువకులు అంతా ముందుకు రావలెనని ఉపదేశించారు.

పిమ్మట ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్. జి. రంగాగారు ప్రదర్శనమును ప్రారంభించారు. ఇట్టి ప్రదర్శనాలు రైతులకు చాలా శ్రేయస్కరమనీ, పండించే పంటలకు గిట్టుబాటు ధరలు లేవంగున, రైతులు అసంతృప్తి పడరాదనీ, ఇందుకొరకు తాము ప్రభుత్వమువారితో హెచ్చరిక చేస్తున్నారనీ అన్నారు. గ్రామాల వారు సోమరితనముగ కూర్చొనుటకు వీలులేదనీ, రైతు బిడ్డలు బస్తీలకు పోయి విదేశీ విద్యను నేర్చుకొని తృప్తి పడక, నూతన వ్యవసాయ విద్యను నేర్చుకొనవలెననీ అన్నారు.

మలబారుగోపాలుగారు వందనములు అర్పించిరి.

మంత్రి భక్తవత్సలంగారిచే ప్రారంభోత్సవం

చిత్తూరు, మార్చి 31: నిన్నటి దినం మదరాసు పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలంగారు, మద్రాసునుండి చిత్తూరుకు వచ్చిరి. వారికి మునిసిపలు బంగళాదగ్గర, పురప్రముఖులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు, ఘనమైన స్వాగతమొసంగిరి. మంత్రిగారికి శాతాచారిగారు (ఎమ్. ఎల్. ఏ.) తేనీటివిందు నొసగిరి. అనంతరం మంత్రిగారు, ఇచ్చటనుండి, అరగొండకు ప్రయాణమైవెళ్లిరి.

అరగొండ గ్రామములో జరుగు పశువుల ప్రదర్శనకు మంత్రిగారు ప్రారంభోత్సవమును జరిపిరి. ఆ సందర్భంలో జరిగినసభకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ఆర్. వెంకటరెడ్డిగారు అధ్యక్షతి వహించిరి.

జిల్లాబోర్డు సభ్యులు ఎ. రాజారెడ్డిగారు, అన్ని గ్రామాలవారికరవు స్వాగతము నొసగుచు చుట్టుపట్లనున్న గ్రామాలవారికి నీటివసతులు లేక, అధిక ఆహారోత్పత్తికి వీలులేకపోవుచున్నదని, ప్రభుత్వమువారు చెలువులను త్వరలో మరమ్మతు చేయించవలయునని, ఈ ఫిర్కాకు విద్యుచ్ఛక్తి వచ్చినయెడల అధిక ఆహారోత్పత్తికి, చాలా దోహదమగునని, ఇందుకై 1948, వ సం॥ సుండి తాము ప్రభుత్వమువారికి, తెలియపరచుచున్నప్పటికి నిర్లక్ష్యము చేయబడుచున్నదని, చిత్తూరు నుండి అరగొండవరకు విద్యుచ్ఛక్తి దీయించినయెడల ఆ వరుసలోని అన్ని గ్రామాల వారును, నీటిపారుదల చేసుకొని ఆహారము నెక్కువగా పండించగలరని, ఈ విషయమై మంత్రిగారు తమ సహాయము చేయవలయునని చెప్పిరి.

తరువాత భక్తవత్సలంగారు ప్రదర్శనమును ప్రారంభించిరి. మంత్రిగారి ఉపన్యాసానంతరము, కల్లూరి సుబ్బారావుగారు, సభ్యులకు వందనములర్పించిరి. తరువాత భరతనాట్య ప్రదర్శనముతో సభ ముగిసినది. (స్వ. వి.)

చంద్రగ్రహణం

బ్రిటనులో కొన్నిచోట్ల సరిగా కనబడలేదట

లండన్ ఏప్రిల్ 2 నేటిరాత్రి 7.9 (గ్రీనిచ్ మెరిడియన్ టైమ్) కు అనగా భారత స్టాండర్డు టైము అర్ధరాత్రి 12.30 కు చంద్రగ్రహణము ప్రారంభమయ్యెను. గ్రహణము పట్టిన 8 నిమిషములవరకు లండన్ మధ్యభాగములో గ్రహణము బాగుగా కనబడెను. కాని 8 నిమిషము లైనతరువాత చంద్రుడు మేఘములలో నదృశ్యుడయ్యెను. గ్రహణములో తక్కిన భాగము కనబడలేదు. గ్రీనిచ్ వాతావరణ పరిశోధనాలయమువారు ఛాయాచిత్రములు తీయజాలకపోయిరి. ఇంగ్లండు దక్షిణ తీరమున కొన్ని ప్రదేశములలో గ్రహణము ఆదినుండి అంతమువరకు బాగా కనబడెను.

అనపర్తి హైస్కూలు వార్షికోత్సవం

అనపర్తి, ఏప్రిల్ 1: శ్రీ రామాలింగారెడ్డి బోర్డుహైస్కూలు ద్వితీయ వార్షికోత్సవము మార్చి 31 న జరిగింది. స్థానిక ఐ. యల్. టి. డి. కంపెనీ మేనేజరు మిస్టర్ జి. మోల్టు సభకధ్యక్షత వహించారు. శ్రీమతిమోల్టు ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టిరి. అధ్యక్షుడు హైస్కూలు ప్రధానోపాధ్యాయులైన బి. గౌరీనాథంగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు. హైస్కూలు ప్రధానోపాధ్యాయుని వందన సమర్పణతో సభ ముగిసినది. తరువాత విద్యార్థులు "యన్. జి. ఓ." నాటకం ప్రదర్శించారు.

రాజమండ్రి పత్రికా రచయితల సమావేశం

రాజమహేంద్రవరం, మార్చి 1: ఆంధ్ర రాష్ట్ర పత్రికా రచయితల సంఘ అధ్యక్షులు, ఇండియన్ రిపబ్లిక్ సంపాదకులు అయిన చామర్తి వెంకటహనుమంతరావుగారి గౌరవార్థం తూర్పుగోదావరిజిల్లా పత్రికా రచయితల సంఘ కార్యదర్శి దంటు కృష్ణమూర్తిగారు యిటీవల తమ గృహంలో అల్పాహారవిందు చేసిరి. డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు (పురపాలక సంఘ అధ్యక్షులు) శ్రీ పాద సుబ్రహ్మణ్య శాస్త్రి (కళాభివర్ధనీ పరిషత్తు అధ్యక్షులు) 'హవ్యవాహన' భీమిపాటి కామేశ్వరరావు, మద్దూరి శివరామకృష్ణయ్య, చాగంటి సత్యనారాయణమూర్తి మున్నగు ప్రముఖులు, పలువురు పత్రికారచయితలు హాజరైరి. రచయితలకు సంబంధించిన వివిధవిషయములపై చర్చలు గూడ కొనసాగినవి. స్వ. వి.

అరవిందాశ్రమ వాసులకు 'మాత' ఆశీర్వాదము

పుదుచ్చేరి, ఏప్రిల్ 2: అరవిందాశ్రమవాసులు 'మాత' గా భావించువారై 1914 సం॥ మార్చి 30 వ తేదీన పుదుచ్చేరి. వచ్చి అరవిందుని దర్శించెను. ఆమె పుదుచ్చేరి వచ్చి 35 ఏండ్లు నిండుటచేత శుక్రవారమునాడు ఆమె ఆశ్రమవాసులకు తన సందేశముకల కరపత్రరూపమున ఆశీర్వాదములొసంగెను. నా చిత్తశుద్ధి పరిపూర్ణమైనదైనయెడల నేను మంచిదానినిగా నగపడ నవసరములేదు. మంచిదానినిగా నగపడుటకంటె మంచిదానినై యుండుట మేలు' అని ఆమె తన సందేశములో చెప్పుచున్నది. ఆమె ఆశీర్వదించుచుండ ఆశ్రమవాసులు ఆమెయుండగా వెళ్లిరి. అరవిందుని మొదటిసారి దర్శనము చేసిన నాడు ఆమె తన 'ప్రార్థనలు, ధ్యానములు' అను సంపుటములో ఈ క్రింది ప్రకటన గావించి యుండెనని పాఠకులకు జ్ఞాపకము చేయుదును 'వందలకొలది జీవులు తమస్సులో నిమగ్నులై యున్న నేనూయె? నిన్న మేమువూచిన మహాసౌభాగ్యము భూమిపై నున్నాడు. భూమిపై ఆయన రాజ్యమేర్పడుచున్నదు తమస్సు జ్యోతిగా మారునని ఆతని సాన్నిధ్యమె ఋజువు చేయజాలి యున్నది.'

కమ్యూనిస్టులను పట్టి ప్రభుత్వానికి అప్పగించండి

మల్కాపురంలో పోలీసు డి.ఐ.జి. ఉద్బోధ

జగ్గయ్యపేట, మార్చి 31: రాష్ట్రములు తాలూకాలలో యీ మధ్య జరుగుచున్న కమ్యూనిస్టుల హింసాకాండను గురించిన వివరాలు తెలిసికొనే నిమిత్తం పోలీసు డిప్యూటీ యిన్‌స్పెక్టరు జనరల్ రాజరత్నంపిళ్లైగారు నిన్న యీ ప్రాంతానికి వచ్చారు. వారితోటు జిల్లా పోలీసు సూపరెండెంటు, డిప్యూటీ సూపరెండెంటు, అనుమాపురం డిప్యూటీ కలెక్టరుగారు ఉన్నారు. వారు రాగానే కమ్యూనిస్టులవాడికి గురైన విశ్వేశ్వరాయపురం మునసబుగారి యింటిని, పుమ్యూరి మాగాజుగారి ధాన్యంగారి దోపిడీ జరిగిన ప్రదేశాన్ని మరికొన్ని ప్రదేశాలను దర్శించారు.

హైస్కూలు ఆవరణలో జరిగిన పెద్ద బహిరంగసభలో డిప్యూటీ యిన్‌స్పెక్టరు జనరల్‌గారు యీవిధంగా ఉపన్యసించారు.

"కాంగ్రెసు 60 సంవత్సరాల కృషి ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించింది. స్వాతంత్ర్య వాయువులిన్నీ పీల్చే యీదమయంలో కొన్ని చిక్కులను మనకేర్పడుచున్నవని చెప్పిరి.

ఈ చిక్కులలో కమ్యూనిస్టుల అరాచకత్వము పరిగణించిన విషయం గానే మారింది. అధ్రప్యు కలిగిలకలుపెట్టి అనేక కెట్లు బలంగావున్న మన జాతీయ ప్రభుత్వాన్ని యీ అల్పసంఖ్యాకులైన కమ్యూనిస్టులు తమ క్రూరకృత్యాలతో కూలదోయాలని చూస్తున్నారు.

స్వాతంత్ర్యంకోసం జరిపిన పోరాటాలలో కాంగ్రెసు నాయకులు ముందునిలువబడి తమ లక్ష్యసిద్ధికై క్రమపడేవారు. వారి కృషి సఫలమయ్యేదికాని నేటి కమ్యూనిస్టులుమాత్రం మన స్వాతంత్ర్య వినాశనానికి పరదేశాలతో చేతులు కలుపుకున్నారు.

మీకు ముఖ్యంగా ఒక విషయం చెప్పదలచాను. కమ్యూనిస్టు గూండాలను, హంతకులను నిర్మూలించదలచిన బాధ్యత మనదేనవుతుంది. వారిని మూలమూడడానికి పోలీసులతో పూర్తిగా సహకరించండి. ఆ విషయంలో మా సిబ్బందిని మీయిష్టం వచ్చినదిగా వాడుకోండి. మమిష్టి కృషితో మీరు కమ్యూనిస్టులను నిర్జీవంగానో, నిర్జీవంగానో ప్రభుత్వానికి అప్పగించండి. కలుపివేయుటలో గాని ఒక నిర్దారణలో మీ సహకారం వచ్చాను అనే నా చింత" యీ ఉపన్యాసాన్ని హైస్కూలు ప్రధానోపాధ్యాయులు అయిన బి. జగన్నాథరావుగారు తెలుగులో తర్జుమా తిరువాతి వారంతో రాజమండ్రి జగ్గారు. (పి. వి)

ఆర్థిక పారిశ్రామిక వ్యాపార విషయాలు

"దేశ ఆర్థికాభ్యుదయ సాధనలో ప్రజాబాహుళ్యసహకారం అవసరం"

ప్లానింగ్ కమిషన్ కర్తవ్యం: పాటిల్ ఉద్బోధ

నాగపూర్, ఏప్రిల్ 2: జనాభా అభివృద్ధితో పాటు ఉత్పత్తిని సమానంగా పెంపొందించటమే ప్లానింగ్ కమిషన్ ప్రధాన కర్తవ్యమని ప్లానింగ్ కమిషన్ సభ్యుడూ, భారతప్రభుత్వ ఆహార కమిషనరూ అయిన ఆర్. కె. పాటిల్‌గారు నేడిక్కడ కాంగ్రెసువాదుల సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

"గ్రామాల జనాభా పెరిగినంతమేరకు వ్యవసాయోత్పత్తి పెరగనందువల్ల నే ప్రస్తుతం మనకు ఈ ఆర్థిక చిక్కులన్నీ వచ్చినవి. వ్యవసాయంలో కొన్ని ప్రమాణాలను నెలకొల్పి, దానికికాగా మిగిలిన జనానికి నిర్మాణాత్మక వ్యాపారాలు కల్పించాలి దేశంలోవున్న 35 కోట్ల ప్రజలను పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులకు తగినట్లు ఉపయోగించటానికి ప్లానింగ్ కమిషన్ ప్రయత్నిస్తున్నది.

దేశీయమైన సంపదలన్నీ సక్రమంగా ఉపయోగపడేట్లుగా ఎనుమతి, దిగుమతులను నిర్వహించి, దేశానికి అవుతున్న ఖర్చును తగ్గించటానికికూడా కమిషన్ ప్రయత్నిస్తున్నది. ప్రజలు అన్నిటికీ ప్రభుత్వంమీద ఆధారపడటం మానుకుని చొరవ, స్వయంకృషి కనపరచాలి." అని ఆయన వివరించాడు.

రాజస్థాన్ అభివృద్ధి పథకం

జైపూర్, ఏప్రియల్ 2: రాజస్థాన్ అభివృద్ధికై ఈ ఏడాదిలో కోటి రూపాయలు ఖర్చుపెట్టే ఒక పథకాన్ని రాజస్థాన్ ప్రభుత్వం ఆమోదించింది. ఈ పథకం ప్రకారం గ్రామాభివృద్ధి కార్యక్రమం, విద్యాలయాలు, వైద్యశాలల స్థాపన మొదలైనవి నిర్వహించ బడతవి.

కొత్తగా 500 ప్రాథమిక పాఠశాలలను, 500 వయోజన విద్యా కేంద్రాలను, 50 విద్యార్థి వసతిగృహాలను తెరుస్తారు. 50 ప్రాథమిక పాఠశాలలను మిడిల్ స్కూళ్లుగానూ, 20 మిడిల్ స్కూళ్లను హైస్కూళ్లుగానూ, ఒక హైస్కూలును ఇంటర్మీడియట్ కాలేజిగానూ మారుస్తారు. 25 ఆరోగ్యపతి వైద్యశాలలు, 50 ఆయుర్వేద వైద్యశాలలు, ఒక సంచార వైద్యశాల తెరవబడతవి. క్షయ వ్యాధి చికిత్స, బి. సి. జి. ఇంజక్షన్‌లకు 138 వేలు ప్రత్యేకించబడినవి. గ్రామపారిపుద్ధ్యం కోసం 658 వేలు ప్రత్యేకించబడ్డవి. మిగిలినది పబ్లిక్ వర్క్సుకు వినియోగిస్తారు.

జెకోస్లవేకియాతో వాణిజ్యం

ప్రాగ్, ఏప్రిల్ 2: ఇండియా, జెకోస్లవేకియాల మధ్య వ్యాపారానికి లోగడ చేసుకున్న ఒప్పందం మార్చి 31 తో అంతం కావటంవల్ల కొత్త ఒడంబడిక చేసుకొనటానికై మార్చి 21 నుంచి ఇక్కడ సంప్రదింపులు జరుగుతున్నవని, సంప్రదింపులు వచ్చేవారం పూర్తికాగలవని తెలుస్తున్నది. ప్రాగ్‌లో ఇండియా రాయబారి రాఘవన్ భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు.

ఈ ప్రతినిధి వర్గం కిందటివారం జెక్కులకు జల్లి స్విట్జర్లాండ్‌తో వాణిజ్య సంప్రదింపులను జరిపివచ్చింది.

వస్త్ర వ్యాపారంలో జపాన్ పోటీ: అమెరికా భయం

పాంబీచ్, (ఫ్లోరిడా), ఏప్రిల్ 2: పత్తి వస్త్ర పారిశ్రామికుల పోటీ నుంచి అమెరికన్ పరిశ్రమను రక్షించటానికై ఒక టారిఫ్ విధానాన్ని అవలంబించవలసినదని అమెరికన్ వస్త్ర పారిశ్రామికులు కేంద్ర ఫెడరల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జపాన్ గుడ్డలమిల్లులు తిరిగి పొంతదారుకు అప్పగిస్తూ ఆక్రమణ అధికారులు ఇటీవలనే ఉత్తర్వులు చేశారు. వారి పద్ధతిని పరిశీలించటానికి వస్త్ర నిపుణులతో ప్రతినిధితోపాటుగా తమనిపుణులనుకూడా పంపాలని అమెరికన్ వస్త్ర పారిశ్రామికులు నిశ్చయించారు.

తిరువాన్కూర్‌లో పరిశ్రమలు

ఈ సం॥ తిరువాన్కూర్ కొచిన్ ప్రభుత్వం 418 లక్షలు 18 పారిశ్రామిక సంస్థలలో పెట్టుబడి పెట్టి మరి 125 లక్షలు అప్పుగా పెట్టినవని పరిశ్రమలమంత్రి పుంజా రామదాసు గారు శాసనసభలో వెల్లడి చేశారు. ఈ సంస్థలలోతిరువాన్కూర్ స్టేట్ స్టీల్ వుడ్ ఫ్యాక్టరీ, పింగాణి ఫ్యాక్టరీ, ఖనిజ ప్యాక్టరీలు సంతృప్తికరంగా పని చేస్తున్నవని ఆయన వెల్లడించాడు.

నాసిక్‌లో పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ

బొంబాయి ప్రభుత్వం నాసిక్‌లో నిర్వహిస్తున్న డిస్టిలరీ ఆగస్టునుంచి పవర్ ఆల్కహాల్‌ను ఉత్పత్తి చేస్తుందనీ కావలసిన యంత్రాలలో కొన్ని అప్పుడే వచ్చినవనీ తెలుస్తున్నది. ఇదివరకు సారాయి తయారు చేస్తూఉన్న ఈ డిస్టిలరీ, మద్యనిషేధం వచ్చినప్పటినుంచీ రెక్టిఫైడ్, డీనేచర్డ్ స్పిరిట్‌లను తయారు చేస్తున్నది.

పరిశ్రమల పరిశీలన

కాన్పూర్, ఏప్రిల్ 2: వస్త్ర పరిశ్రమ, ఉక్కు, గనుల పరిశ్రమలలో గల పరిస్థితులను పరిశీలించటంకోసం ఒక విచారణ సంఘాన్ని నెలకొల్పాలని భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది. ఈ విచారణసంఘం కార్మికులకు సక్రమంగా పనిని చూపించే విషయంలోనే కాక, ఫ్యాక్టరీలలో దురాచారాలు నివారించటానికి, పరుకు డిస్ట్రిబ్యూషన్‌ను చులకన చేయటానికి, ఖర్చులు తగ్గించటానికి కూడా సూచనలు చేయగలదు.

కలకత్తాకు విమానాలలో నారింజ పండ్ల రవాణా

గౌహతి, ఏప్రిల్ 2: ఖాసీ, జెయింటా కొండలయందున్న షిల్లా అను ప్రదేశము నుండి లక్షల కొలది ఆసామ్ నారింజలను విమానములలో కలకత్తా రవాణా చేసిరి. గత డిసెంబరు మాసాంతమున ప్రారంభమైన ఈ రవాణా యిప్పుడే అంతమైనది. 150 విమానములలో 10 లక్షల పౌనల నారింజలను ఈ కాలములో రవాణా చేసిరి. ఇండో-పాకిస్తాన్ వర్తక ప్రతిష్టంభనము వల్ల ఖాసీ, జెయింటా కొండలలో పండు పండ్లు, తమలపాకులు మున్నగునవి నిలిచిపోవునను భయమేర్పడుటచేత వాటికి మార్కెట్లు చూపుటకై ఈ రవాణా స్కీమును చేపట్టిరి. షేలా షిలాంగుకు 45 మైళ్ల దూరమున నున్నది. ఇచ్చటి అడవిని కొట్టివేసి విమానములు దిగుటకు అనువైన ప్రదేశముగా చేసిరి.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 3:

బంగారం - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డు బొమ్మ నిల్వుటాక్సుతోసహా రు. 76-8-0 పెట్లా బంగారు తులం 116-6-0 మూసబంగారు 115-0-0 నీమబెంకి తులం 100 కి (రెడి) 137-8-0 వెండి తులం 1-కి 1-14-6.

పేరుసెనగ: (531 కా 1-కి ఎన్నో జోడ్జాగిడ్డంగులు) మెషీన్ (నిల్వుటాక్సుతో సహా) ఖరారు రు. 179, 180 [illegible] ఎక్సుపెల్లర్ (ఏవరకైన) నిలో 3% యఫ్. యఫ్. ఎ. రు. 860-0-0 [illegible] (కొత్త కొట్లు గల [illegible] క్విలాన్. రు. 35-0-0 35-8 0

ఆముదం

కాం.2 500 జోడులుగలది రు. 295, 300

పంచదార

"ఫకిరూ" (2 అందరు) 92 11-9
"రాంబోలా" (2 అందరు) 91-6-9
"లోహోట్" (2 అందరు) 91-7-3

భద్రాచలంలో 100 రూ.ల దొంగనోట్ల చెలామణి

భద్రాచలం, ఏప్రిల్ 3: భద్రాచలం ప్రాంతంలో నూరురూపాయిల దొంగనోట్లు వందలకొలదీ చెలామణీ అవుతున్నాయని ఒక వదంతి వ్యాపించింది. దీని కాధారాలు రూఢిగా తెలియుటంలేదు. స్థానిక సబ్ ట్రెజరీ అధికారి ఈ విషయాన్ని రిజర్వుబ్యాంకికి తెలియజేశారు. స్వ. వి.

భద్రాచలంలో కలరా అదుపుదల

భద్రాచలం, ఏప్రిల్ 3: ఈ ప్రాంతంలో ఇటీవల ప్రబలిన కలరావ్యాధి జిల్లాలోగ్యాధికారి ఎ. సి. పాధి స్వయంగా తీసుకున్న నివారణ చర్యలమూలంగా ఇప్పుడు అదుపులోకి వచ్చింది. స్థానిక ప్రజలలో 2500 మందికి, 15000 మంది యాత్రికులకు కలరా ఇంజక్షనులు యివ్వబడ్డాయి ఇప్పటికి 8 మందికి వ్యాధిలో 6 గురు మరణించారు. 2 కేసు మరణము కూడా జరిగింది. (స్వ. వి)

మున్షీ దంపతులు అమెరికా పర్యటన

న్యూయార్క్, ఏప్రిల్ 2: భారత పార్లమెంటు సభ్యులు శ్రీ కె. ఎమ్ మున్షీగారును, ఆతని సహధర్మచారిణి శ్రీమతి లీలావతి మున్షీగారును మంగళవారము నాడు అమెరికా పర్యటనకుగా న్యూయార్కు చేరినట్లు తెలియవచ్చినది. గతవారము శ్రీమున్షీగారు వాషింగ్టనను చూచిరి. తిరిగి పర్యటనలో ఆయన సాన్ ఫ్రాన్సిస్కో, లాస్ ఆంజిలిస్, చికాగో మున్నగు ప్రదేశములను చూచవలయుచున్నాడు. తాను అమెరికాలో అనుకొన్నదానికంటె యింకా కొంతకాలముండునని, మే నాటివరకు తేదని లండన్ బయలుదేరి వెళ్లగోయమండెవని మున్షీగారు చెప్పిరి.

అమెరికన్ వైద్యశిక్షణాధికారుల పిలుపు పుచ్చుకొనుటకు శ్రీ మున్షీగారు మార్చి 24 న న్యూయార్కు వచ్చిరని పాఠకులకు తెలిసియేయున్నది. న్యూయార్కులోను, బాల్టిమూరులోను కర్ణశస్త్రచికిత్సలు ఆయనను పరిక్షించి తన పరిపుణతకు పరీక్షలు పూనితిరము అయిన వైద్యులచే మరియొకసారి పరీక్ష చేయించుకొనును.

రేడియో ప్రోగ్రాములు

ఏప్రిల్ 5 బుధవారం

విజయవాడ

ఉ. 7 తెలుగున వార్తలు. 7-15 జి. నాగేశభట్లు. 8 ఆంగ్లమున వార్తలు. 8-15 గీతావళి. 8-30 పుల్లెలశారి పోతు యాజులు వయోలిన్. మ. 1 పుల్లెలశారి సోమయాజులు వయోలిన్. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు. 1-50 తెలుగున వార్తలు. 2-15 హిందీ పాఠము. 4 గానసుధ. సా. 5-30 జి. లక్ష్మీనారాయణశాస్త్రి వీణ. 6 ఆంగ్లమున వార్తలు. 6-30 గీతావళి, 6-39 గ్రామస్థుల కార్యక్రమం. 7-0 తెలుగున వార్తలు. 7-30 తారాపథం (కి) 7-45 ప్రసంగం. 8-0 జి. నాగేశభట్టు. 8-30 టి. లక్ష్మీనారాయణ శాస్త్రి వీణ. 9-0 ఆంగ్లమున వార్తలు. 9-15 పార్వతీ పరిణయం. హరికథా కాలక్షేపం. భండారి విల్లి భానుమూర్తి భాగవతార్.

మద్రాసు (ఎ)

ఉ 7-30 కనులా త్యాగరాజు వీణ. 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 తమిళ సంగీతం. (కి) 8-30 (బి) కలి. మ 12-30 టి. ఎన్ వీరరాఘవన్ వయోలిన్. 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు 2-15 హిందీపాఠము 2-30 (బి) వలె. 4 0 (బి) వలె. 4-30 పాశ్చాత్య సంగీతం (కి) సా॥ 5 30 కె. వి. పరోజ 6-0 ఆంగ్లమున వార్తలు 6-20 కె. వి. లక్ష్మి 7-0 టి. ఎన్. కల్యాణం 7-30 నిలయ విద్యాంసులు 8-0 (బి) వలె 8-30 మంగళ్ళ వక్కడి ఎన్. రాజగోపాలయ్యర్ 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 ఆంగ్ల ప్రసంగం. 9-30 హిందీపాఠము. 9-45 (బి) వలె. 10-0 గాత్ర సంగీతం (కి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తురయూర్ రాజగోపాలశర్మ (కి) 7 45 (ఎ) వలె. 8-30 టి. గోమతిబాయ్. మ॥ 12 కార్మికుల కార్యక్రమం. 12-30 (ఎ) వలె 1-50 తెలుగున వా॥ 2-15 హిందీ పాఠము 2-30 ఎ. సూర్యకళ-జయంతి. 4 జి. వి. చెల్లమ్మాళ్. సా॥ 5-30 (ఎ) వలె. 6-20 నాయింపంగీతం (కి). 6-30 గ్రామస్థుల కార్యక్రమం. ఆహారధ్యయం సమృద్ధి, అదనపుఘాయుల సేద్యము ప్రసంగం. 7 తెలుగున వా॥ 7-15 పాండవ రాజసూయము హరికథా కాలక్షేపం 7-45 సంస్కృతి సాహిత్య పరిశీలన, ఇతిహాసములోని ప్రకృతి వర్ణన ప్రసంగం. 8 ముక్తాపం సూపకము రచన బి. వి. కృష్ణారావు. 8-30 (ఎ) వలె. 9-30 హిందీ పాఠము. 9-45 వి ఎస్. సోమసుందరం వీణువు 10 (ఎ) వలె.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తుర్కపల్లి సంగీతం. 7-30 కర్ణాటక సంగీతం. 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వార్తలు 8-30 ఉయాల్ జాంపారి 9-15 కవాలీ మ. 12-0 కొండలు 1-30 ఆంగ్లమున వార్తలు 1-50 తెలుగున వార్తలు సా. 5-0 కవాలీ 6 30 ఖయాల్ ఖీమ్‌పాస్ 6-0 ఆంగ్లమున వార్తలు 6-20 సారంగి 6-30 గ్రామసీమ 7-0 తెలుగున వార్తలు 7. 15 గ్రామసీమ 7-45 కవాలీ 8-15 ఆంగ్లమున ప్రసంగం. 8-30 భజనావళి 8-45 భజన్. 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 శ్రోతలు కోరినపాటలు (కి).

కావలెను

ఒక టెక్స్టయిల్ ప్రింటింగు దాగ అనుభవం గల స్కర్టీ ఆర్టిస్టు ఎంగ్రేవరు కావలెను. అనుభవము డిప్లమోలు వగైరా వివరాలు తెలుపుతూ దరఖాస్తులు పంపుకొనవచ్చును. బాక్సు నం 5/537 C/o, ఆంధ్రపత్రిక, మద్రాసు

కావలెను

వర్క్‌షాపులో తయారైన యిత్తడి, రాగి, అల్యూమినియం, ఎవర్ బ్రైట్ పాత్రలు, ఫర్నిచరు, చిన్న మెషినరీలు, ఐరన్ రూఫ్ ట్రస్సులు, గేట్లు మొదలైన ప్రావక్షులు అమ్మకములు వృద్ధిపరచుటకు నమ్మకము గల డీలర్లు, సంస్థలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎనీనము రు. 1,000/- డిపాజిట్టు కట్టగలవారే దరఖాస్తులు పెట్టుకొనవలెను మంచి బ్యాంకు రిఫరెన్సులు అవసరము. షరతులు తదితర వివరములకు దిగువ అడ్రెసుకు వ్రాయండి. సెక్రటరి, స్ట్రాతీ కో ఆపరేటివ్ యింజనీరింగ్ వర్క్‌షాప్సు లిమిటెడ్, పోర్చుగీస్ చర్చి వీధి, జి. టి. మద్రాసు 1.

ప్రకటన

క్రమాల్ యార్జంగు జాగీరు గ్రామములోని పరిటాలతాలూకా గిరిఆమ్మాపురగ్రామంలో (ప్రస్తుతము యీ గ్రామాలు కృష్ణా జిల్లా నందిగామ తాలూకాలో చేరినవి) ఖుర్షీదు జహాన్ తాలెయారు బేగం గారికి పట్టాపుట్టి పాళ్ళు భుక్తములలో యున్న యీక్రింది షెడ్యూల్ దాఖలా కృష్ణ లంకభూములు - విక్రయించ దలచినారు. గాన కొనదలచినవారు యీ క్రింది అడ్రసుకు పదిహేనురోజులలో వచ్చి సంప్రతించవచ్చును.

షెడ్యూలు

సర్వే నెంబరు:	విస్తీర్ణం:	నిస్తు: రు. అ. పై.
331	ఎ. 33-0	66—0—0
332	30-0	60—0—0
333	25-0	50—0—0

ఖుర్షీదు జహాన్ తాలెయారు బేగం, దేవిడి కమాల్ యార్జంగు మండి మీరుఆలీఖాన్, హైద్రాబాదు. (దక్కన్)

"నేనీదేశస్తుడను"

నాలో విదేశపు రక్తం ఏమీ లేదు. నాకు అందరకూ తెలిపేందుకు అందరకూ అందుబాటుగా అందరిలోనూ అన్నిచోట్లా ఉంటున్నాను. నన్ను తీసుకు వెళ్లండి మీ యింటికి. మీ పిల్లలను ఆడిస్తాను నవ్విస్తాను. శరీరబలమూ బుద్ధిబలమూ గల వారినిగా చేస్తాను. ఇరుగూ పొరుగూ మీ బిడ్డలను జాగ్రత్త మరిసేటట్టు చేస్తాను ఈనాడే మీ పిల్లలకూ నాకూ స్నేహాన్ని కలగజేయ గోరుచున్నాను.

ఇట్లు,

జె. డబ్ల్యు. డిపోవారి గ్రైప్ వాటర్, వర్తకులకు విక్రయదారులు:
వి. యస్. నారాయణసన్సు H.O. కాకినాడ.

చర్మ వ్యాధి బాధితులకు మీ చర్మవ్యాధికి రింగోజోన్ లోషనుగాని, ఆయింటుమెంటుగాని వాడండి. తామర, ఏనుగగజ్జి, గజ్జిఇతరచర్మ వ్యాధులకు 15ఏండ్లనుండి ప్రసిద్ధినొందిన చికిత్స.

KINGOZONE
OINTMENT & LOTION
ప్రతిచోట అమ్మబడును
THE ZONE CHEMICAL CO.,
BOMBAY 4.

మదనకామేశ్వర తైలం

ఇది మేహములు, నిత్కాక, నిస్సత్తువ, ఖండ వక్షము, అతిమూత్రము, మొదలగువాటిని అరికట్టి, మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 2 డబ్బీలు చాలును 30 తులముల డబ్బిరు 2/- పోస్టేజి ప్రత్యేకము

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పిఠాపురం. (నెల్లూరుజిల్లా)

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press Thambu Chetty St. Madras

"పార్లమెంటరీ బోర్డు చర్య పార్టీ నియమ విరుద్ధం"

శ్రీ శంకర్రావు దేవుకు ప్రకాశం గారి రెండవ లేఖ

మదరాసు, ఏప్రిల్ 2: పార్లమెంటరీ బోర్డువారు తనకు ఇచ్చిన క్రమశిక్షణ చర్యనోటీసు, వారిచర్య మదరాసు శాసనసభా కాంగ్రెసు పక్ష నియమావళి సూత్రములకు విరుద్ధమని శ్రీ ప్రకాశం పంతులుగారు నేడు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శంకర్రావు దేవుకు మరొక లేఖ వ్రాసిరి.

కాంగ్రెసుపార్టీ నియమావళిలో క్రమశిక్షణ విధానమునకు సంబంధించిన సూత్రములను ఉదహరించుచు పంతులుగారు రిట్లు వ్రాసిరి:

నిన్న మాకు వ్రాధినలేఖకు అనుబంధముగా మదరాసు కాంగ్రెసు శాసనసభా పక్ష నియమావళిలో క్రమశిక్షణ చర్యా విధానము, శాసనసభా కాంగ్రెసు పక్షము నుండి సభ్యుని బహిష్కరించుటకు సంబంధించిన సూత్రములను పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు, కార్యదర్శులు, సభ్యుల దృష్టికి తీసుకొని రాదలచితిని.

నాతో కూడ చేర్చి 16 మంది మదరాసు శాసనసభా కాంగ్రెసు పక్షసభ్యులకు శాసనసభా కాంగ్రెసు పక్షనాయకుడు శ్రీకుమారస్వామి రాజాగారు క్రమశిక్షణచర్య ఏల తీసుకొనరాదో తెలుపగోరుచు నోటీసులు జారీచేసిరి. నోటీసు అందజేయబడిన నూర్పి 30 తేదీ నుండి 15 రోజుల్లోగా సంజాయిషి ఇవ్వవలసియున్నది. పార్టీ నియమావళి ననుసరించి సభ్యుని బహిష్కరణ, క్రమశిక్షణచర్య 2/3 వంతు సభ్యులు హాజరైన పార్టీ సర్వసభ్య సమావేశములో చర్చించవలసియున్నది. చర్య తీసుకొనదలచిన సభ్యులు నిర్ణయము జరిగేముందు సభలో విన్న వించుకొనవచ్చును. సభ్యుల మీద క్రమశిక్షణచర్యకు సంబంధించిన విషయములు ముందుగా మదరాసు శాసనసభా కాంగ్రెసు పక్షము విచారించిన మీదట పార్లమెంటరీ బోర్డు చేపట్టవచ్చును. సూక్ష్మముగా మదరాసు శాసనసభా కాంగ్రెసుపక్షము క్రింది కోర్టు, పార్లమెంటరీబోర్డు అప్పీలు కోర్టు అని చెప్పవచ్చును. ఏప్రియల్ 4 గు లోగ నన్ను సంజాయిషీ పంపగోరి పార్లమెంటరీబోర్డుకార్యదర్శి కార్యవిధానమును ఉల్లాసపరచి యున్నాడు. శాసనసభా కాంగ్రెసుపక్ష నాయకుడు నాతో కూడ చేర్చి 16 మంది సభ్యులకు ఏప్రియల్ 15 లోగ సమాధానములు పంపగోరిరి. నన్ను ఏప్రియల్ నాలుగులోగా, ఇతరసభ్యులను నారముగోజులలోగా సంజాయిషీలు పంపమనిగోరి పార్లమెంటరీబోర్డు వైర్మను కార్యదర్శులు అశాస్త్రీయముగా ప్రవర్తించుట ఆశ్చర్యముగా యున్నది. ఇది విస్మరించరాని అపసవ్యాలు.

మదరాసు శాసనసభా కాంగ్రెసుపక్ష నియమావళి సూత్రము (30) ననుసరించి "పార్టీ నియమాలను, పార్టీ నాయకునికి, పార్టీకి, పార్టీ కార్యవర్గమునకు అప్రతిష్ట కలిగించే చర్యను చేయునటువంటి సభ్యుని పార్టీ సభ్యుల మొత్తములో 2/3 మంది సమావేశమైన సభలో ఆ సభ్యుని పార్టీ నుండి తొలగించుచు నిర్ణయము చేయవచ్చును. ఇంతేగాక పదరుసభ్యుని ప్రవర్తనగురించి ఉత్తరచర్యలు తీసుకొనుటకు రాష్ట్రీ, అ. భా. కాంగ్రెసు కార్యవర్గములకు నివేదించవలెను.

ఆ ప్రత్యేక సభ్యునికి తన వ్యవధి ఇవ్వకుండా సంజాయిషీ పుచ్చుకొనకుండా పార్టీపై నిర్ణయములు ఏమీ చేయకూడదు" పార్లమెంటరీబోర్డు నాకు మార్చి 29 తేదీన జారీచేసిన నోటీసు ద్వారా శాసనసభా కాంగ్రెసు పక్ష సమావేశములో సంజాయిషీ చెప్పుకొనే అవకాశం నిరాకరించబడెను. పార్లమెంటరీ బోర్డు మదరాసు శాసనసభా కాంగ్రెసు పక్ష నియమములు వాటించకుండా పార్టీ సభ్యులకు పార్టీ సమావేశమునకు విన్నవించుకొనే ప్రాథమిక హక్కుకు భంగం కలిగించినదని పేరగ చెప్ప నవసరములేదు ఈ పరిస్థితులలో పార్లమెంటరీ బోర్డుచర్యలు, నిర్ణయములు క్రమవిరుద్ధము, అశాస్త్రీయము అయి యున్నది. ఈ నా వుత్తరమును పార్లమెంటరీబోర్డు ముందుంచి బోర్డువారే మదరాసు శాసనసభా కాంగ్రెసుపక్షము ఈ విషయమును పరిశీలించి పరిష్కరించునరకు దరిమిలా చర్యలు నిలుపు చేయవలసినదిగా కోరుచున్నాను" అని వ్రాసిరి.

హాంకాంగులో వ్యాపార విమానాల విధ్వంసనం

టైం బాంబుల ప్రయోగం

హాంకాంగు, ఏప్రిల్ 2: నేడు హాంకాంగులో ఏడు వ్యాపార విమానాలు టైము బాంబులతో విధ్వంసం చేయబడినవి. ఎవరికీ నష్టంకలగలేదు ఇవి చైనా వారికొరకు అమెరికాలో నిర్మాణమైన 16 విమానాలలోనివి. ఈ విధ్వంసన చర్య నాలుగుగంటల కాలంలో జరిగింది. ఈ సంఘటన హాంకాంగులోని లైటక్ విమాన కేంద్రంలో జరిగింది. అక్కడి పెద్దఎత్తున పోలీసు కాపలా ఏర్పాటు చేయబడింది.

ఈ విమానాలు చైనా నేషనల్ ఏవియేషన్ కార్పొరేషనువారివి. ఆరుసెలల పాటు ఈ వ్యాపారసంస్థ మరొక సంస్థతో పాటు చైనా కమ్యూనిస్టుల పక్షం అయింది. ఈ విమానాలు ఎవరికి చెందాలన్నీ విషయం కోర్టుద్వారా తేలేవరకూ వీటిని ఇక్కడ నిలిపిశంచారు.

విమానాలలో పనిచేసేవారే బాంబులు పెట్టిశంటారని పోలీసు ఉన్నతాధికారి ఒకరన్నారు. బాంబులు చిన్నవట. వాటి మూలంగా విమానాలు పూర్తిగా ధ్వంసం కాలేదట. కమ్యూనిస్టుల పక్షమయిన రెండవ కంపెనీ విమానాలేవీ దెబ్బతినలేదు.

రెండు కంపెనీల విమానాలూ కమ్యూనిస్టు ప్రభుత్వానికి చెందినవేనని హాంకాంగులోని కోర్టు తీర్పు చెప్పిందిగాని ఈ తీర్పుపై అప్పీలు జరిగిశన్నది. చైనా జాతీయవాదులూ, అమెరికావారు ఈ అప్పీలు చేసిశన్నారట అప్పీలుపై తీర్పు చెప్పేవరకూ ఈ విషయమై విచారించరాదని బ్రిటిషు పార్లమెంటులో వలస శాఖామంత్రి సెక్రవారంనాడు తెలిపారు.

ఈ విమానాలను సరిగా రక్షించడానికి తగిన చర్యలు తీసుకొనలేదని హాంకాంగు ప్రభుత్వాన్ని రెండు విమాన కంపెనీల కమ్యూనిస్టు యజమానులు ఆక్షేపించారు. నేడు జరిగిన నష్టానికి వారే బాధ్యులని వారన్నారు.

రష్యా చైనా విమానసంస్థ

రష్యా చైనాలు సంయుక్తంగా ఒక విమానయాన సంస్థ నెలకొల్పడానికిగాను మాస్కోలో ఒప్పందిక జరిగిందట.

ఈ నూతన సంస్థ పెకింగుకూ చీటాకూ మధ్యనూ, ఇర్కుట్స్కుకూ ఆలా అటాకూ మధ్యనూ మూడు మార్గాలలో విమానాలు నడుపుతుందట. ఇందులో ఉభయ దేశాలకూ సమభాగస్వామ్యం ముంటుందట.

ఒప్పందిక మార్చి 27 న జరిగింది. చైనాయొక్క పౌరవిమానయానాలను అభివృద్ధిపరిచి, ఉభయదేశాలమధ్య ఆర్థిక సంబంధాలు ఒలపరచడం దీని ఉద్దేశం.

ప్రతీకారం తలపెట్టకండి

ప్రజలకు ప. బెంగాల్ గవర్నర్ విజ్ఞప్తి

కలకత్తా, ఏప్రిల్ 2: "తూర్పు బెంగాల్ పరిస్థితి ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు. కనక అనవసరాందోళన చెందవద్దు. ఈ ఆందోళనతో తొందరపడి యేమీ చేయవద్దు. అలా చేసినట్లైతే, పాకిస్థాన్‌లో జరిగే దురాగత చర్యలకు, యిక్కడ అమాయకులైనవారు దురవస్థలపాలౌతారు. పశ్చిమ బెంగాల్‌లో ప్రతీకారానికి పూనుకొన్నంత మాత్రాన, తూర్పు పాకిస్థాన్ హిందూ కాందిశీకుల దుర్భర పరిస్థితి నివారణకాజాలదు" అని, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కైలాస్‌నాథ్ కట్జూ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

వంగీయ సంస్కృత పరిషత్తు తొలి స్నాతకోత్సవ సందర్భమున, కైలాసనాథ కట్జూ ప్రసంగిస్తూ యీ విజ్ఞప్తిచేశారు.

అస్సాంలో మోహన్లాల్ సెక్సేనా పర్యటన

సిల్చార్, ఏప్రిల్ 2: భారత ప్రభుత్వ కాందిశీక పునరావాస శాఖా మంత్రి మోహన్‌లాల్ సెక్సేనా, యిక్కడ రెండు రోజుల పర్యటన ముగించుకొని నిన్న కలకత్తాకు బయలుదేరి వెళ్లారు.

సిల్చార్‌లో ఉన్న రెండు రోజులూ సెక్సేనా కాందిశీక శిబిరాలను సందర్శించారు. కాందిశీకుల పునరావాసం నిమిత్తమైన యేర్పాట్లను గురించి అధికారులతోనూ, ఆనధికారులతోనూ చర్చించారు.

పత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, భారత ప్రభుత్వం, కాందిశీక పునరావాసం నిమిత్తం 10 లక్షలయా, అస్సాం ప్రభుత్వానికి యిచ్చిందని, యీ పునరావాస కృషిలో ప్రజలంతా తోడ్పడాలని సెక్సేనా విజ్ఞప్తి చేశారు.

తూర్పు పాకిస్థాన్ నుంచి 4 లక్షల కాందిశీకుల రాక

భారత ప్రభుత్వ పునరావాస శాఖ సలహాదారు శ్రీమతి రేణుకారే ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 2: ఇంతవరకూ తూర్పు పాకిస్థాన్ నుంచి 4 లక్షలమంది హిందూ కాందిశీకులు ప. బెంగాలు వచ్చారని, రోజుకు 10 వేల మంది చొ॥ వస్తున్నారని, భారతప్రభుత్వం కాందిశీక పునరావాస శాఖా సలహాదారు శ్రీమతి రేణుకారే ప్రకటించింది. కాందిశీకుల ప్రయాణానికి సౌకర్యాలు అభివృద్ధి చేసినట్లయితేనూ, తూ. పాకిస్థాన్‌నుంచి కాందిశీకులను తెచ్చుటకు వెళ్లిన స్టీమర్లు తిరిగి రావడంతోనూ, యీ కాందిశీకుల సంఖ్య సహజంగా పెరుగగలదనిరే అన్నది.

తూ. పాకిస్థాన్‌లో ఉన్న అల్ప సంఖ్యాకులు యావన్మందీ, ఉచిత రక్షణ సౌకర్యాలతో, తమ ఆస్థిపాస్తులను యేమీ కోల్పోకుండా, ప. బెంగాలుకు చేరాలని కాందిశీకుల కోరిక. ఈ కోరికకు, యేపద్ధతిలో యెంతవరకు నెరవేర్చాల్సినదీ, వారు తమ నాయకులకు వదలితే బాగుండును.

పశ్చిమబెంగాలును విడిచిపెట్టి మిగతా రాష్ట్రాలకు పోకుండా ఉండాలని, అందులోనూ ముఖ్యంగా కలకత్తా నగరంలోనే స్థావరం యేర్పాటుచేసుకొని ఉండాలని, కొంతమంది కాందిశీకులలో అభిప్రాయం ప్రబలడం చాలా శోచనీయము. కాబట్టి యిక్కడికి వచ్చే కాందిశీకులు మిగతా రాష్ట్రాలు తమ స్థిరనివాసమునకు కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని అక్కడికి వెళ్ళాలని నా సలహా" అని శ్రీమతి రేణుకారే విజ్ఞప్తి చేసింది.

తిరుపతి ఉత్తమ ఆరోగ్య కేంద్రమయే అవకాశం

కేశకల్యాణ భవనానికి శంకుస్థాపనచేస్తూ డా॥ రాజన్ సూచన

తిరుపతి, ఏప్రిల్ 2: "తిరుపతిలో ఆదర్శయుక్తమైన శీతోష్ణస్థితి ఉన్నది ఇక్కడ జీవనసౌకర్యాలు కూడా అధికంగా ఉన్నవి. త్వరలో దీనిని దేశానికి ఆత్మకు ఆరోగ్య కేంద్రంగా (శానటోరియం) అభివృద్ధిచేయవచ్చును" అని దేవాలయ ధర్మదాయ శాఖా మంత్రి డా॥ టి. ఎస్. ఎస్. రాజన్ నిన్న నిక్కడ చెప్పారు.

నీటిసమస్యయికి మంచి వసతులు కలిగించగలిగినయెడల తిరుపతి చాలా వాసయోగ్యమైన స్థలముగా నుండునని రి. దేవాలయము చుట్టు ప్రేక్షణీయమగు స్థలము లనేకము లుండుటచేత విశ్రాంతి కోరువారికి తిరుపతి ఆదర్శప్రాయమైన ప్రదేశముగా నుండునని డా॥ రాజనుగారు చెప్పిరి.

యాత్రికులు మొక్కులు తీర్చుకొనుటకు కేశముండనం చేయించుకొనే "కల్యాణ కట్ట" మందిరమునకు శంకుస్థాపన చేస్తూ దేవునికి శిరోజము లర్పించుట గొప్ప త్యాగమని చెప్పారు.

దేవస్థాన కమిషనరు సి. అన్నారావు గారు మాట్లాడుతూ, కొన్ని ఏండ్ల క్రిందటి వరకూ ఇక్కడికి వచ్చే యాత్రికులు సౌకర్యాలు లేకనూ, మంగలివాండ్ర వద్దనూ చాలా యిబ్బందులు పడేవారనీ, ఇప్పుడు కల్యాణ కట్టభవనమును నిర్మించి, మంగళ్లను దేవాలయాధీనంక్రిందకు తెచ్చినందున యాత్రికులకు సుఖంగా ఉన్నదనీ, ఇందువల్ల 25 వేల రూ॥ ల ఆదాయం వస్తున్నదనీ చెప్పారు. కొత్తగా నిర్మించబడు మందిరానికి 40 వేల రూ. ల అంచనా వేయబడిందని కూడా చెప్పారు.

పత్రికావిలేఖరులతో గోష్ఠి జరుపుతూ, ఇండియా లోని ప్రధానదేవాలయాలను కేంద్రప్రభుత్వం వశపరుచుకొనే విషయమై తమకెట్టి వర్తమానం రాలేదని, బహుశా అట్టిదేమీ ఇప్పట్లో జరగదనీ, జరిగినా రాష్ట్రప్రభుత్వానికి కొంత అధికారం తప్పక ఉంటుందనీ డా॥ రాజన్ అన్నారు.

తిరుమల-తిరుపతి దేవస్థానానికి చెందిన జమీందారీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే పక్షంలో, ఆ భూములు ధర్మాదాయముండి కొనబడినవి గనుక ప్రత్యేకపరిహారపు రేటును ఇస్తారా అని అడుగగా, జమీన్ ఎస్టేట్ల విషయంలో ఇలాంటి వినక్షణ ఏమీ చూపబడదని మంత్రిగారన్నారు.

దేవాలయాల్లో ఏళ్లతరబడిగా ఉంటున్న కులాల తగాదాలకు పరిష్కారమార్గం చూపవలసిందని అడుగగా, త్వరలో శాసనసభలో ప్రతిపాదించబడే 'బిల్లు' ద్వారా యీ తగాదాలు చాలవరకు సమసిపోగలవని ఆయన అన్నారు.

'భారతవాణి' పత్రికపై పోర్చుగీస్ నిషేధం

బొంబాయి, ఏప్రిల్ 2: "అవాజ్ డి ఇండియా" అనే దినపత్రికను అచ్చొత్తి ప్రచురించేందుకు వీలులేదని పోర్చుగీసు ప్రభుత్వం శాసించింది. ఇది గోవాలో ప్రచారమౌతున్న పోర్చుగీసు దినపత్రిక.

పండిట్ నెహ్రూ పార్లమెంటులో గోవా భవిష్యత్తునుగూర్చి చేసిన ప్రకటన పట్ల వ్యతిరేక భావాన్ని తెలియజేసేందుకు గాను పోర్చుగీసువాళ్లు ఏర్పాటుచేసినసభ యొక్క ఉద్దంతాన్నిగూర్చి ఈ పత్రిక ఒక్క ముక్కగూడా ప్రకటించక పోవడమే ఈ ఉత్తర్వుకు కారణమని తెలుస్తున్నది.

నేడు ఈ పత్రిక సంపాదకుడు నెఖీరా బొంబాయికి చేరుకున్నారు. పోర్చుగీసు ప్రభుత్వం ప్రకటించవలసినదిగా కోరిన వాక్యాలను, నెహ్రూను తిడుతూ సంపాదకీయాలను నేను వ్రాయకపోవడం వల్లనే వారు ఇట్లా చేశారు అని ఆయనఅన్నారు.

బీహార్‌లో కాందిశీక పునరావాసపు యేర్పాట్లు

స్వయంగా రాష్ట్ర గవర్నర్ పరిశీలన

పూర్ణియా, ఏప్రిల్ 1: బీహార్ రాష్ట్రంలోని పూర్ణియా జిల్లాలో తూ. బెంగాల్ కాందిశీకుల పునరావాసమునకు జరిగే యేర్పాట్లను స్వయంగా పరిశీలించే నిమిత్తం, బీహార్ గవర్నర్ యం. యస్. ఆణీ పాట్నానుండి విమానంలో వచ్చాడు.

కాందిశీక స్థావరాలను గవర్నర్ సందర్శించి, వారి స్థితిగతులను, అవసరాలను గురించి విచారించాడు.

ఇంతవరకూ, కథిహార్ కృష్ణగంజి పూర్జియా జిల్లా సరిహద్దు ప్రాంతాలకు 3 వేల మంది కాందిశీకులు వచ్చారు.

గయకు 300 మంది రాక

మూడువందల మంది కాందిశీకులతో, ఒక స్పెషల్ ట్రెయిను, యీ మధ్యాహ్నం, గయా వచ్చింది. స్థానిక అధికారులు వీరికి స్వాగత మిచ్చి ధర్మశాలలోనూ, సత్రములలోనూ, తాత్కాలికంగా వసతి యేర్పాటు చేశారు.

మలయాలో బందిపోటు వ్యతిరేకచర్యలు

సింగపూరు, ఏప్రిలు 2: మలయా అధికారులు ఫిబ్రవరి 26 నుంచి జరిగిన "బందిపోటు వ్యతిరేకమాసం"లో దాదాపు 5 లక్షలమంది పౌరులు పాల్గొన్నారట. ఈ "మాసం" అయిదు వారాలు నడిచింది. మలయా ఫెడరేషనులోని ప్రజలలో దాదాపు సగమంది వాలంటీర్లుగా చేరారట. ఈ "మాసం"లో ఒక వాలంటీరు చంపబడ్డాడు, మరొకడు బలంగానూ, ఇంకా నలుగురు కొద్దిగానూ గాయపడ్డారు.

మధ్య మలయాలోని పీరాంగు రాష్ట్రంలో నిన్న సాయుధమైన రైలుబండి ఒకటి పడగొట్టబడింది. ఇంజనూ, రెండు వాగనులూ పట్టాలు తప్పినవి. ప్రాణనష్టం జరగలేదు. గతరాత్రి క్వాలాలంపూరులో వినోద ప్రదర్శనం జరిగేచోట బాంబు పేలినందున 26 మంది గాయపడ్డారు. ఇద్దరికి బలంగా గాయాలుతగినవి. నలుగురు ప్రమాదస్థితిలో ఉన్నారు.

నేటి ఉదయం క్వాలాపిలాగద్ద ఒక పోలీసు కాల్చివేయబడ్డాడు. అతనివెంట ఉన్న మరొక పోలీసు తప్పించుకున్నాడు.

చైనా జాతీయ సైనికులకు నిర్బంధం

రంగూను, ఏప్రిల్ 2: నిన్న చైనా పరిహద్దుదాటి వెంటూంగులో ప్రవేశించిన 98 వ చైనా డివిజను తాలూకు సైనికులు నిరాయుధులు గావించబడి నిర్బంధంలో ఉంచబడ్డారు.

కాన్పూర్ విద్యుత్ కేంద్ర విధ్వంసానికి పెద్ద కుట్ర

8 మంది కమ్యూనిస్టుల అరెస్టు

కాన్పూర్, ఏప్రిల్ 2: కాన్పూరు విద్యుచ్ఛక్తి నిలయమును నాశము చేయలేక బెడగొట్టు కుట్రను నేడు పోలీసులు బయటికితీసిరి. విద్యుచ్ఛక్తి నిలయము నందలి యంత్రములు చెడగొట్టబడెనని పోలీసులు కనుగొని 8 మందిని అరెస్టు చేసిరి. వీరు కమ్యూనిస్టులట. అధికారులు విశేషంగా భద్రతాచర్యలు గైకొనియున్నారు. విద్యుచ్ఛక్తి నిలయములో పనిచేయు వారిని రక్షించుటకు ఆయుధ పాణులగు పోలీసులు గస్తీ తిరుగుచున్నారు. విధ్వంసకచర్యలయెడల పశ్చాత్తాపభూతి జరుపువారిని అరెస్టు చేయవలసినదని, వారిపై అవసరమైన బలప్రయోగము గావింపవలసినదని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువులు గావించెను

హైద్రాబాద్ ప్రభుత్వ శాఖలలో మార్పులు

హైద్రాబాద్, ఏప్రిల్ 2. హైద్రాబాద్ అకౌంట్సు ఆడిటుశాఖలను ఇండియా అకౌంట్సు ఆడిటుశాఖలో విలీనం చేసిన కారణంగా అకౌంట్సు ఆడిటు కంట్రోలరు జనరలు యికనుండి హైదరాబాద్ అకౌంటెంటు జనరలు అని వ్యవహరింపబడతాడని ప్రభుత్వం నేడు ప్రకటనచేసింది. హైదరాబాదు సంస్థాన జీవితభీమా నిధిని హైదరాబాదు ప్రభుత్వ మేనదుపుటకు నిర్ణయించింది. ఈనిధి కార్యాలయం అమ్మకంపన్ను కమిషనరు దిల్ సుఖ్‌రామ్ అజమాయిషీ కింద ఉంచబడింది.

1949 - వాగార్డులు

వాగార్డ్సుకు విజయవంతమైన అభివృద్ధితో 1949 గడిచింది. భీమా ప్రజల నిరంతర ప్రవర్ధమానమగు విశ్వాసము, సహకారమువల్లను, మా ప్రచారకుల అఖండమైన కృషివల్లను రెండు కంపెనీలును మంచి ప్రీమియం రాబడిని సేకరించి, గత సంవత్సరపు వ్యాపారమును అధిగమించినవి.

20,000 కంటె ఎక్కువ మంది మోటార్ యజమానులకు వాగార్డ్సు సేవచేసియున్నది. అందువల్ల పదమూడు లక్షలరూపాయలకు పైగా ప్రీమియం చేకూరినది. 20,000 కంటె ఎక్కువమంది బండ్ల యజమానులు మూడవ పార్టీలయెడల వారికి గల బాధ్యతలగురించి నిశ్చంతగా యున్నారు ప్రతి సమస్య, పెద్దదిగాని చిన్నదిగాని, అతి శ్రద్ధతో గమనింపబడి, బండి యజమానికి తృప్తికరముగా పరిష్కరింపబడుచున్నది.

అదేమాదిరి జీవిత భీమాలో గూడ. తక్కువ ఖర్చులవల్ల, నిధి, క్రమక్రమముగా నిర్మింపబడినది పట్టాదారుల శ్రేయస్సే కంపెనీకి ప్రధానము.

అన్ని శాఖలలోను మొత్తం ప్రీమియము యిరవైమూడు లక్షలరూపాయలకు మించినది. ఇంత వ్యాపారము జరుగుటకు కారణభూతులైన ప్రజలకు, అసంఖ్యాకులైన మా ప్రచారకులకు మా కృతజ్ఞతను తెలుపవలసియున్నది

అమోఘమైన సేవ, పోటీమీద రేట్లు, నిరంతర వృద్ధి, ఇవియే మా అభివృద్ధికి సాధనములు.

మీ భీమా సమస్యలన్నిటికి మాతో సంప్రదించండి.

వాగార్డు ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
వాగార్డు ఫైర్ అండ్ జనరల్ యిన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్డాఫీసు: "వాగార్డు హౌస్" 11-12, సెకండ్ లైన్ బీచి, మద్రాసు 1.

భారతదేశమంతటను బ్రాంచీలు ఏజన్సీలు కలవు.

హెచ్. డి. రాజా,
జనరల్ మేనేజరు.